RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




08 డిసెంబర్ 2024 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:161




## ప్రజాపాలన–ప్రజా విజావిజయోత్సవాల వేడుకలు

హైదరాబాద్ డిసెంబర్ 06:: ప్రజాపాలన– ప్రజా విజావిజయోత్సవాల ముగింపు వేడుకలను డిసెంబర్ 07వ తేది నుండి 09వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేడుకలలో ప్రజలు కూడా పాలు పంచుకుని సంబరాలు జరుపుకునే విధంగా కార్యక్రమాల రూప కల్పన చేశారు. ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వేదికగా పలు సంగీత, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ సంగీత కళాకారులు వందే మాతరం శ్రీనివాస్, రాహుల్ సిప్లిగంజ్, తమన్ ల సంగీత కచేరీలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. సందర్శకుల కోసం సాంస్కృతిక,ఫుడ్, హస్తకళల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్ వద్ద బాణాసంచా ప్రదర్శన, ట్యాంక్ బండ్ వద్ద డ్రోన్ షో, భారత వాయు దళం చే ఎయిర్ షో ఆహుతులను ఆకట్టుకోనున్నాయి. పూర్తి కార్యక్రమాల వివరాలు తేదీల వారీగా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

### ‘ప్రజాపాలన - ప్రజావిజయోత్సవాలు’ వేడుకలు
### (నెక్లెస్ రోడ్, HMDA గ్రౌండ్స్)

| క్రమ సంఖ్య | తేదీ /సమయం | కార్యక్రమం | వేదిక |
|---|---|---|---|
| 1. | 07.12.2024 | 1.సాంస్కృతిక కార్యక్రమాలు - మూడు వేదికలు (5 - 9PM) | నెక్లెస్ రోడ్ |
| | | 2.సంగీత కచేరీ - శ్రీ వందేమాతరం శ్రీనివాస్ (7 - 8.30 PM) | HMDA గ్రౌండ్స్ IMAX |
| | | 3.ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ | ఉదయం - రాత్రి వరకు |
| | | నగరంలో వీధి దీపాల (GHMC ప్రాంతం) అలంకరణ | రాత్రి సమయం |
| 2. | 08.12.2024 | 1.ఎయిర్ షో | ట్యాంక్ బండ్ వద్ద |
| | | 2.సంగీత కచేరీ - శ్రీ రాహుల్ సిప్లిగంజ్ (7PM to 8.30 PM) | HMDA గ్రౌండ్స్ IMAX |
| | | 3.సాంస్కృతిక కార్యక్రమాలు – (5 PM to 9 PM) | 3 వేదికలు - నెక్లెస్ రోడ్ |
| | | 4.ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ | ఉదయం - రాత్రి వరకు |
| | | 5.నగరంలో వీధి దీపాల (GHMC ప్రాంతం) అలంకరణ | రాత్రి సమయం |
| 3. | 09.12.2024 | 1.తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ (5.00 PM) | సచివాలయంలో |
| | | 2.బహిరంగ సభ – గౌరవ ముఖ్యమంత్రి (5PM to 5.45PM) | సచివాలయంలో |
| | | 3. డ్రోన్ షో (5.45 PM to 6 PM) | |
| | | 4. బాణసంచా (6.05 PM to 6.20 PM) | |
| | | 5. గౌరవ ముఖ్యమంత్రి - కల్చరల్ వేదికకు చేరుకుంటారు. (6.10 PM) | |
| | | 6. సంగీత కచేరీ - శ్రీ ఎస్ తమన్ (7 PM to 8.30 PM | HMDA గ్రౌండ్స్ IMAX |
| | | 7. సాంస్కృతిక కార్యక్రమాలు – (5 PM to 9 PM) | |
| | | 8. ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ | ఉదయం - రాత్రి వరకు |
| | | 9. నగరంలో వీధి దీపాల (GHMC ప్రాంతం) అలంకరణ | రాత్రి సమయం |

GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF LANGUAGE AND CULTURE

**PRAJA PALANA PRAJA VIJAYOTSAVALU**

Tentative Schedule of Proposed Cultural Programmes at “Stage-1 - Opp. Rajiv Gandhi Statue” from 7th to 9th December, 2024

| S. No. | Date | Time | Name of the Programme | Name of the Team Leader | Contact No. |
|---|---|---|---|---|---|
| 1. | 07.12.2024 | 5.00 – 6.00 PM | Orchestra – Songs | Ramamurthy & Team Kala Sagaram | 9542477688 |
| 2. | | 6.00 – 6.45 PM | Perini Natyam | K. Santosh & Team S.T. Govt. College of Music and Dane, Hyderabad | 9550926710 |
| 3. | | 6.45 – 7.30 PM | Kathak | Ravinder Raju & Team | 9849297679 |
| 4. | | 7.30 – 8.00 PM | Kuchipudi | Indira Parasharam & Team | 8008221459 |
| 5. | | 8.00 – 9.00 PM | Bhaktha Prahlada Surabhi Natakam | Jachandra Varma & Team | 9494507007 |
| 6. | 08.12.2024 | 5.00 – 6.00 PM | Songs by TSS Artists | Vadde Shankar | 9885266596 |
| 7. | | 6.00 – 6.45 PM | Bonala Kolatam | G. Neela & Team | 9985534347 |
| 8. | | 6.45 – 7.15 PM | Mohini Attam | Mythili Anoop & Team | 9030040525 |
| 9. | | 7.15 – 8.00 PM | Bharatantyam | P. Pramod Reddy & Team | 9848867399 |
| 10. | | 8.00 – 9.00 PM | Theatre Skit | Birru Kiran & Team | 9550092506 |
| 11. | 09.12.2024 | 5.00 – 6.00 PM | Songs by TSS Artists | Vadde Shankar | 9885266596 |
| 12. | | 6.00 – 7.00 PM | Odissi | Sudipta Panda & Team | 7842425421 |
| 13. | | 7.00 – 7.45 PM | Fusion | Arza Varshini & Team | 8790298578 |
| 14. | | 7.45 – 8.30 PM | Magic | Janardhan Kesamoni | 9848524657 |
| 15. | | 8.30 – 9.00 PM | Oggu Dolu Vinyasam | M. Ashok & Team | 7032583486 |

**Anchor:** Sri Mallam Ramesh - 9603677961

**Coordination from Department of Language and Culture:**
1. Sri P. Narsimulu, Field Officer - 9177945965
2. Sri T. Ravikanth, Lecturer – 7799208494
3. Sri D. Krishna Kumar, Senior Assistant – 9912155525
4. Sri J. Ashwin Kumar, O.S. – 9440014250

GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF LANGUAGE AND CULTURE

**PRAJA PALANA PRAJA VIJAYOTSAVALU**

Tentative Schedule of Proposed Cultrual Programmes at “Stage-2 – Opp. to NTR Garden” from 7th to 9th December, 2024

| S. No. | Date | Time | Name of the Programme | Name of the Team Leader | Contact No. |
|---|---|---|---|---|---|
| 1. | 07.12.2024 | 5.00 – 6.00 PM | Tyagaraja Keertanas | Davvuri Padma Priya & Team | 9704693919 |
| 2. | | 6.00 – 6.45 PM | Perini Natyam | D. Raj Kumar & Team | 7731901986 |
| 3. | | 6.45 – 7.30 PM | Kuchipudi | Vasumathi Varkala & Team | 8008200669 |
| 4. | | 7.30 – 8.00 PM | Skit | Prabhakar & Team | 9951190564 |
| 5. | | 8.00 – 9.00 PM | Qawwali & Sufi Sangeeth | Zakir Hussain Taj & Team | 7981439633 |
| 6. | 08.12.2024 | 5.00 – 6.00 PM | Songs by TSS Artists | Jatoth Balu | 9912018595 |
| 7. | | 6.00 – 6.45 PM | Odissi | Arpitha & Team | 7093504779 |
| 8. | | 6.45 – 7.15 PM | Kuchipudi Dance | G. Ravi Kumar & Team | 9704830973 |
| 9. | | 7.45 – 8.15 PM | Ventriloquism & Mimicry | Lakkarapu Ramesh | 9849009743 |
| 10. | | 8.15 – 9.00 PM | Chindu Yakshaganam | P. Krishna & Team, NZB | 8008596639 |
| 11. | 09.12.2024 | 5.00 – 6.00 PM | Songs by TSS Artists | Jatoth Balu | 9912018595 |
| 12. | | 6.00 – 6.45 PM | Kuchipudi | Koka Vijayalaxmi & Team | 9849465103 |
| 13. | | 6.45 – 7.30 PM | Bharatanatyam | Sridevi & Team | 9912557000 |
| 14. | | 7.30 – 8.45 PM | Magic & Mimicry | Siripuram Srinivas & Team | 8790974887 |
| 15. | | 8.45 – 9.00 PM | Kathak | Chandra Tapa Saha & Team | 8019601037 |

**Anchor:** Sri J.S. Aravind – 9848273161

**Coordination from Department of Language and Culture:**
1. Sri R. Nagaraju, Field Officer - 7386364333
2. Sri Jayakumar Acharya, Assistant Lecturer – 9440235530
3. Sri Jayakishan, Lecturer – 9848874027
4. Sri Sunil, O.S. – 9618112364

GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF LANGUAGE AND CULTURE

**PRAJA PALANA PRAJA VIJAYOTSAVALU**

Tentative Schedule of Proposed Cultrual Programmes at “Stage-3 – Near Foot Over Bridge” from 7th to 9th December, 2024

| S. No. | Date | Time | Name of the Programme | Name of the Team Leader | Contact No. |
|---|---|---|---|---|---|
| 1. | 07.12.2024 | 5.00 – 6.00 PM | Folk Songs & Dance | V. Srinivas Goud & Team | 9440282149 |
| 2. | | 6.00 – 6.45 PM | Kuchipudi | Nadiya & Team | 9966002396 |
| 3. | | 6.45 – 7.30 PM | Bharatantyam | Samatha Rao & Team | 9618528976 |
| 4. | | 7.30 – 8.15 PM | Fusion | Neha Singh & Team | 9963878209 |
| 5. | | 8.15 – 9.00 PM | Ventriloquism Mimicry | Prateek Ramesh Banjara | 8074189783 8465098637 |
| 6. | 08.12.2024 | 5.00 – 6.00 PM | Songs by TSS Artists | Myaka Raju | 9948835036 |
| 7. | | 6.00 – 7.00 PM | Perini | Sandeep & Team | 8639777606 |
| 8. | | 7.00 – 7.45 PM | Kuchipudi Dance | Priyanka Barde & Team | 9533477072 |
| 9. | | 7.45 – 8.15 PM | Magic & Mimicry | | |
| 10. | | 8.15 – 9.00 PM | Chindu Yakshaganam | Chindu Srinivas & Team | 9866641647 |
| 11. | 09.12.2024 | 5.00 – 6.00 PM | Songs by TSS Artists | Myaka Raju | 9948835036 |
| 12. | | 6.00 – 6.45 PM | Kuchipudi Fusion | Bindu Abhinay & Team | 9989499391 |
| 13. | | 6.45 – 7.30 PM | Perini | Ch. Pavan Kumar & Team | 9849373848 |
| 14. | | 7.30 – 8.15 PM | Oggu Katha | Gajarla Devaraju | 9908232954 |
| 15. | | 8.15 – 9.00 PM | Qawwali & Sufi Sangeeth | Parvez Hussain Nizami Qawwal | 9885669783 |

**Anchor:** Sri Sadashiv – 9849439098

**Coordination from Department of Language and Culture:**
1. Sri C. Ravichandra Babu, Assistant Lecturer - 6281551247
2. Sri Nageshwar Rao, Assistant Lecturer – 9866358487
3. Sri P.V. Ramanamurthy – 9849161112
4. Sri Vinod, O.S. - 8019102427

ప్రజాబలం

08 డిసెంబర్ 2024 ఆదివారం

# ఆకాశవాణి అగ్రగణ్య కళాకారుడు

నేదునూరి కృష్ణమూర్తి (1927, అక్టోబరు 10 - 2014, డిసెంబరు 8) కర్ణాటక సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి బిరుదు పొందిన వాడు. మొదట్లో వయొలిన్ మీద ఆసక్తితో ఉన్నా తర్వాత గురువుల సలహాపై గాత్ర సంగీతం వైపు మొగ్గు చూపాడు. శ్రీపాద పినాక పాణి వంటి వారి వద్ద శిష్యరికం చేశాడు. అన్నమాచార్య సంకీర్త నలు, రామదాస కీర్తనలను స్వర పరిచాడు. నాదసుధా తరంగిణి అనే ట్రస్టును ఏర్పాటు చేసి స్వరపరిచిన కీర్తనలను వాటి నొటేషన్లతో సహా ప్రచురించాడు.కృష్ణమూర్తి అక్టోబరు 10, 1927 న తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో రామమూర్తి పంతులు, విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. ఇంట్లో అందరికన్నా చిన్నవారు. వీరి తండ్రి పిఠాపురం రాజా వారి సంస్థాన కార్యాలయంలో పనిచేస్తూండే వారు. నేదునూరి 1940 లో విజయనగరం మహారాజా సంగీత కళాశాలలో వయొలిన్, గాత్రంలో ప్రాథమిక శిక్షణ పొందారు. కీర్తిశేషులు ద్వారం నరసింగరావు నాయుడు శిష్యుడిగా ఉన్నారు. 1945 నుంచి సంగీత సభలలో పాల్గొంటూ వచ్చారు. 1949లో ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంగీత కళానిధి పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి వద్ద చేసి సంగీతంలో గమకాలు, ఇతర మెళకువలలో శిక్షణ పొంది, సంగీత నైపుణ్యానికి మెరుగులు దిద్దారు. ఆల్ ఇండియా రేడియోలో అగ్రగణ్య కళాకారుడిగా వెలుగులోకి వచ్చారు. 1951 నుండి ఐదు దశాబ్దాలకు పైగా మద్రాసు సంగీత అకాడమీలో ప్రదర్శనలు ఇస్తూ వచ్చారు. బాల్యం నుండి ఆయనకు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది. అష్టపదులు, తరంగాలు, రామాయణ కృతులు పాడారు. చిన్నతనంలో నేదునూరి గ్రామంలో పెరిగిన ఆయన, విద్వాన్ అప్పా రావు వద్ద వర్ణాలుబీ కల్లూరి వేణు గోపాల రావు వద్ద  అష్ట పదులు, తరంగాలు  నేర్చు కున్నారు. అప్పల నరసింహం సహకారంతో విజయ నగరం మహారాజా కాలేజీలో చేరారు.  ఆయన అనేక అన్నమయ్య కృతులకు బాణీలు కట్టాడు. "నానాటి బ్రతుకు నాటకము" కీర్తనకు నేదునూరి కట్టిన బాణీని ప్రశంసిస్తూ ఎం. ఎస్. సుబ్బులక్ష్మి "నేదునూరి గారూ, ఆ ఒక్కపాటకు బాణీని కట్టినందుకు మీకు సంగీత కళానిధి ఇవ్వచ్చుండి" అని మెచ్చుకున్న సంఘటన. 1991 లో సంగీత కళానిధి పురస్కారం ఇచ్చినప్పుడు సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ ఆయన పేరును ప్రతిపా దించగా, సుబ్బులక్ష్మి ఆ ప్రతి పాదనకు ఆమోద ముద్ర వేశారు. 2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారానికి కూడా ఎంపికయ్యారు. సంగీత లోకంలో ప్రముఖ స్థానం సంపాయించు కున్నారు. సంగీత అకాడమీలో యాభై యేళ్ళకు పైగా పాడారు. తన సుదీర్ఘ సంగీత యాత్రలో అనేక సంగీత కోవిదు లయిన ద్వారం వెంకట స్వామి నాయుడు, డాక్టర్ శ్రీపాద పినాక పాణి, లాల్గుడి జయరామన్, ఎం ఎస్ సుబ్బులక్ష్మి, పేరి శ్రీరామ మూర్తి (వయొలిన్), వెంకట రమణ (మృదంగం), నేమాని సోమ యాజులు (ఘటం) ఇత్యాదులచే  నేదునూరి కొనియాడ బడ్డారు. నేదునూరి విజయవాడ జీ వీ ఆర్ ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాల, ప్రధాన అధ్యాపకుడిగా, సికింద్రా బాద్, విజయ నగరం, తిరుపతి సంగీత కళాశాలలో పని చేసారు. వేంకటేశ్వర, నాగార్జున విశ్వ విద్యాలయాలలో ఆర్ట్స్ విభాగం డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా, ఆల్ ఇండియా రేడియో, సంగీత విభాగ ఆడిషన్ బోర్డ్ సభ్యుడిగా పనిచేసారు. కొంతకాలం ఆంధ్ర విశ్వ విద్యాలయం గౌరవ ఆచార్యుడిగా ఉన్నారు.  నేదునూరి కృష్ణమూర్తి స్వర పరచిన కీర్తనలలో - దాశరథి శతకం పద్యాలు, రాగ సుధా రసాలతో భద్రాచల రామదాస కీర్తనలు  సీడీల రూపంలో తెచ్చారు. అన్నమాచార్య సంకీర్తనలు, పద కదంబం మీద పలు సీడీలు, కేసెట్లు వెలువరించారు. ఆల్ ఇండియా రేడియో భక్తి రంజనిలో కూర్చిన నారాయణ తీర్థ తరంగాలు, రామదాస కీర్తనలు వాసికెక్కాయి. టీ టీ డీ - ఆస్థాన విద్వాంసులుగా నియమితులైయ్యారు. అన్నమాచార్య కృతులని కూర్చి సంగీత లోకానికి అందించారు. మద్రాసు సంగీత అకాడమి నుండి సంగీత కళానిధి గౌరవం అందు కున్నారు. శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం (2002), నేషనల్ ఎమినెన్స్ అవార్డు (2006), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి కళా నీరాజనం పురస్కారం (1995),  2013 లో కొప్పరపు కవుల ప్రతిభా పురస్కారం అవార్డులు, గౌరవ పురస్కారాలు అందుకున్నారు. నేదునూరి ప్రముఖ శిష్యులలో కళాప్రపూర్ణ చిట్టి అబ్బాయి, శ్రీమతి కోక సత్యవతి, శ్రీమతి కె. సరస్వతి వుధ్యార్తి, జి. బాలకృష్ణ ప్రసాద్, శ్రీమతి శోభారాజు, మల్లాది సోదరులు (శివరామ ప్రసాద్, రవి కుమార్) ఉన్నారు. నేదునూరి 2014 డిసెంబరు 8న, అనారోగ్యంతో బాధపడుతూ 87 సంవత్సరాల వయసులో దేహం చాలించారు.

# నకిరేకల్ నియోజకవర్గ ప్రజల 17 ఏళ్ల కలను నిజం చేసిన ప్రజాప్రభుత్వం..







**నల్లగొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**-నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో డిప్యూటి సియం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శాసనమండలి చెర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే క్రోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే  కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రెస్ అకాడమి చెర్మెన్ శ్రీనివాసరెడ్డి , దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, రాష్ట్ర డైరీ డెవలప్ మెంట్ చెర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నేతి విద్యాసాగర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపరి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# నెక్లస్ రోడ్ లో ఫుడ్ స్టాళ్లను ప్రారంభించిన స్పీకర్  గడ్డం ప్రసాద్ కుమార్





**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:హైదరాబాద్, డిసెంబర్ 7 :** ప్రజాపాలన - విజయోత్సవాలలో భాగంగా నెక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను రాష్ట్ర శాసన సభ స్పీకర్  గడ్డం ప్రసాద్ కుమార్, ఈ రోజు సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మున్సిపల్ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్, జీఏడీ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

పలు పసందైన వంటకాలతో ఫుడ్ స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం, పరిసర ప్రాంతాలు విద్యుత్ దీపాలంకరణతో మెరుస్తాన్నాయి. నగరంలో ప్రసిద్ధి చెందిన పలు బ్రాండెడ్ హోటల్స్  ఈ ఫుడ్ స్టాళ్ళ కౌంటర్స్ ఏర్పాటు చేశాయి. హైదరాబాదీ బిర్యాని, మొగులాయి వంటకాలు, చాట్, ఐస్ క్రీం, నార్తన్ తదితర వెరైటీ ఫుడ్ స్టాళ్ళ ఏర్పాటు. హైదరాబాద్, మొగులాయి, తెలంగాణ, ఆంధ్ర వంటకాలతో పాటు బేకరి ఐటమ్స్ ఐస్ క్రిమ్ పార్లర్లను  విజయోత్సవాల్లో పాల్గోనే సందర్శకుల సౌకర్యార్థం వందకు పైగా ఫుడ్ స్టాళ్లను అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయంగా పేరొందిన హైద్రాబాదీ దమ్ బిర్యాని తోపాటు మొగలాయి, జఫ్రాని బిర్యాని పర్యాటకులకు అందించేందుకు ప్రముఖ హోటళ్ళయిన ప్యారెడైజ్, పిస్తా హౌజ్, షాదాబ్, బడేమియా కబాబ్ తదితర హోటళ్లు తమ బ్రాండ్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

వీటితోపాటు తెలంగాణ వంటకాలుగా పేరొందిన పాలమూరు గ్రీల్, తెలంగాణ విందు,  అంకాపూర్ నాటు కోడి చికెను, ఫుడ్ జాయింట్స్ ను అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ కెఫ్, బ్రౌన్ బేర్ బేకరిలు ఫ్రాంకిల్ మ్యాగి హాట్స్పాట్ కాంటినెంటల్ కాఫీ, ఫ్రాంకి అండ్ రోల్స్, మొమోస్ అండ్ ఫ్రైస్ తో పాటు గోకుల్ చాట్  కూడ తమ సంస్థ ఫుడ్ స్టాళ్లను  ఏర్పాటు చేసారు. వీటి,తో పాటు ఆగ్రా చాట్ అండ్ స్వీట్స్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇందిరా  మహిళ శక్తి క్యాంటిన్లను కూడ  ఏర్పాటు చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి ఏడు నవోదయ స్కూళ్లు

## కేంద్ర కేబినెట్ నిర్ణయం

## దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లో

## 28 కొత్త నవోదయల ఏర్పాటు

## 85 కేంద్రీయ విద్యాలయాల

## ఏర్పాటుకూ ఆమోదం..

న్యూఢిల్లీ రాష్ట్రానికి ఏడు నవోదయ స్కూళ్లను కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో కేంద్ర మంత్రి వర్గ సమావేశం జరిగింది. ఇందులో ఏడు రాష్ట్రాల్లో 28 కొత్త నవోదయ స్కూళ్లతో పాటు 19 రాష్ట్రాల్లో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తెలంగాణకు కేటాయించిన 7 నవోదయ స్కూళ్లను జగిత్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్నారు.అరుణాచల్ప్రదేశ్లో ఎనిమిది, అస్సాంలో ఆరు, మణిపూర్లో మూడు, పశ్చిమ బెంగాల్ లో రెండు, కర్నాటక, మహారాష్ట్రలో ఒక్కోటి చొప్పున నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్కూళ్ల ఏర్పాటుకు 2024 నుంచి 2029 మధ్య రూ.2,359.82 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇక కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు 2025--26 నుంచి ఎనిమిదేండ్లలో రూ. 5,872.08 కోట్లు ఖర్చు చేస్తారు. ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఢిల్లీ మెట్రో నాలుగో విడత ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. రిథాలా నుంచి కుండ్లీ వరకు 26 కిలో మీటర్ల మేర ఈ మెట్రో ప్రాజెక్టును విస్తరిస్తారు. దేశ రాజధాని, పొరుగన ఉన్న హర్యానా మధ్య కనెక్టివిటీని మరింత మెరుగుపరుస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# బెజవాడలో ఇళ్లు బంగారు బాతు గుడ్లే...

విజయవాడ, డిసెంబర్ 7, కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక విజయవాడలో ఇళ్ల అద్దెలు పెరిగాయి. అమరావతి రాజధానిపై గత ప్రభుత్వం మీమాంస గత ఐదేళ్లుగా కొనసాగించిన నేపథ్యంలో గతంలో విజయవాడ వేదికగా వ్యాపారాలు నిర్వహించాలన్నా, ఇల్లు నిర్మించాలన్నా, ఉద్యోగాల కోసం ఇక్కడికి రావాలన్నా, ఇతర రాష్ట్రాల నుంచి వెనకడుగు వేయవలసిన పరిస్థితులు ఉండేవి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించేలాగా ముందడుగు వేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ మొత్తానికి సెంటర్ ఆఫ్ ది పాయింట్‌గా ఉన్న విజయవాడ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఉంది. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి విద్య, వ్యాపారం,ఉద్యోగ అవసరాల కోసం వస్తున్న వారి సంఖ్య ఇటీవల పెరుగుతుంది. గత ఐదేళ్లలో హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చి ఇల్లు నిర్మించుకోవాలన్నా హైదరాబాద్ నుంచి ఉద్యోగాల కోసం రాష్ట్రం తర్వాత ఇక్కడికి వచ్చిన ఉద్యోగస్తులు ఇక్కడ శాశ్వతంగా ఏర్పాటు చేసుకోవాలన్నా వెనకడుగు వేశారు. దీంతో గత ఐదేళ్లుగా ఉద్యోగస్తులు మొత్తం కూడా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వేదికగా తమ నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వంలో ఉద్యోగులుగా ఉన్న వారంతా విజయవాడ కేంద్రంగా నివాసాలు ఏర్పాటు చేసుకోవడం గానీ అద్దెకు ఉండేందుకు కానీ ముందుకు రాలేదు. వారంలో ఐదు రోజులు పాటు విధుల్లో పాల్గొని చివరి రెండు రోజులు తిరిగి హైదరాబాద్ వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు గత ఐదేళ్లు కనిపించాయి. ముఖ్యంగా విజయవాడలో 2014-2019 మధ్య ఇళ్ల కోసం కార్యాలయాల కోసం భవనాలు సైతం దొరకని పరిస్థితులు ఉండేవి. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయి ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగులు సైతం ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు సైతం అద్దెలు భరించలేక ఖాళీ చేసి వెళ్ళిపోయారు. అయితే తాజాగా 2024 ఎన్నికల్లో ప్రభుత్వం అధికారుల్లోకి రాగానే రాజధానిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం విజయవాడ కేంద్రంగానే కార్యకలాపాలను విస్తరించడంతో తాజాగా అద్దెలు మళ్ళీ పెరిగాయవిజయవాడకు రవాణా పరంగా అన్ని అవకాశాలు ఉండటంతో చాలామంది విజయవాడ నగరం కేంద్రంగానే ఉండేందుకు ఇటీవల ఆసక్తి చూపిస్తున్నారు. నగరం చుట్టుపక్కల ఎటు చూసినా ఐదు కిలోమీటర్ల లోపే విస్తరించి ఉండటం ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా కూడా 20 నిమిషాలు మాత్రమే సమయం పడుతుండటంతో విజయవాడలో నివాసాలను మళ్ళీ ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ ఇలా చెప్పుకుంటూ పోతే ట్రాన్స్పోర్టేషన్‌కు ఈజీగా ఉండటంతో విజయవాడకు ఎక్కువమంది మళ్ళీ తిరిగి వలస వస్తున్నారు. అయితే వీటన్నిటికీ కారణం కూటమి ప్రభుత్వం మళ్ళీ తిరిగి అధికారంలోకి రావడమేనని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. గత కొంతకాలంగా విజయవాడ కేంద్రంగా నిర్మాణరంగం పూర్తిగా వెనుకబడింది, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణ రంగం ఊపొందుకోవడంతో ఉద్యోగం, వ్యాపారం కోసం వచ్చే వారి సంఖ్య కూడా ఇటీవల గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పెరగడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు కూడా విజయవాడ కేంద్రంగానే నివాసాలను, కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. టెక్ , ఫైనాన్స్, డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్ సెక్టార్‌లో ఉన్నా తమ కార్యకలాపాలను విజయవాడలో మళ్ళీ తిరిగి విస్తరిస్తున్నారు.

దీనితో కొంత కాలంగా ఇళ్లను ఖాళీగా ఉంచుకొని ఎదురు చూపులు చూసిన వారంతా ఫుల్ ఖుషిలో ఉన్నారు. ప్రస్తుతం డిమాండ్ దృష్ట్యా ఇంతకాలం ఇబ్బందులు పడుతున్న వాళ్లు ఒక్కసారిగా అవకాశాలు వచ్చాయని భావించి ఇంటి అద్దెలు పెంచేశారు. ప్రస్తుతం విజయవాడ నగరానికి ఐదు కిలోమీటర్ల పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అద్దెకి తీసుకోవాలంటే కనీసం రూ.15000 నుంచి రూ.25 వేల రూపాయల వరకు ఛార్జ్ చేస్తున్నారు.

ఇక 3 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే అయితే రూ.25 నుంచి 60 వేల రూపాయల వరకు అద్దెలు వసూలు చేస్తున్నారు. అయితే వీటికి అదనంగా మెయింటెనెన్స్‌తో పాటు ఇతరత్రా ఛార్జీలు సైతం వసూలు చేస్తున్నారు.

అద్దెలు పెరిగాయన్న బాధ కొంతమేరకు ఉన్నా కూడా నగరం అభివృద్ధి చెందడం వేగంగా విస్తరించడంతో ప్రస్తుతం తప్పనిసరి పరిస్థితుల్లోనే అద్దెలు పెంచుతున్నామని యజమానులు అంటున్నారు. ముఖ్యంగా కృష్ణ, గుంటూరు రెండు జిల్లాలకు విజయవాడ కేవలం బోర్డర్‌గా ఉండటంతో వచ్చే వారి సంఖ్య వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉందని ఇప్పుడున్న పరిస్థితుల్లో అవకాశం ఉన్నంత మేరకు అన్ని వసతులతో పాటు అందుబాటులో ఉండేలాగా విజయవాడ నగర కేంద్రంగా ఉండటంతోనే అద్దెలు ఎంతైనా దిగేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

# ప్రహసనంగా ఆర్టీజీఎస్...

విజయవాడ, డిసెంబర్ 7, రియల్ టైమ్ గవర్నెన్స్? ప్రభుత్వ పాలన, ప్రజా సమస్యల పరిష్కారం, పాలనా పరమైన సమస్యల్ని పరిష్కరించడంలో టెక్నాలజీని వినియోగించడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దేశంలో ముందుంటారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత పౌరసేవల్ని అందించడంలో మిగిలిన రాష్ట్రాలకు చంద్రబాబు ముందుచూపు ఆదర్శంగా నిలుస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత చంద్రనబాబు ఆలోచనలకు అనుగుణంగా ఏర్పాటైన సాంకేతిక వ్యవస్థల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ ఒకటి.ప్రభుత్వ యంత్రాంగాలు, శాఖలు అన్నింటిని ఒకే తాటిపైకి తీసుకొచ్చి ఏక కాలంలో ఏ శాఖలో ఏ అంశాన్నైనా పరిశీలించేలా ఆర్టీజీఎస్ వ్యవస్థను తీర్చిదిద్దారు. క్లుప్తంగా చెప్పాలంటే విశాఖ సముద్ర తీర ప్రాంతంలో సముద్ర కెరటాలు, అటుపోట్లను కూడా వెలగపూడిలో కూర్చుని పర్యవేక్షించే అవకాశం ఆర్టీజీఎస్‌లో ఉండేది. తీర ప్రాంతాల్లో అలల తీవ్రత అధికంగా ఉన్న సమయంలో సందర్శకులు ప్రమాదానికి గురైతే ఆర్జీజీఎస్ కెమెరాల్లో పరిశీలించి విశాఖ పోలీసుల్ని అప్రమత్తం చేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. 2017లో ఆర్టీజీఎస్ ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడి నుంచి సమావేశాలు నిర్వహించడానికి మొగ్గు చూపేవారు.ఆర్టీజీఎస్‌కు మరో కోణం కూడా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు టెక్నాలజీ వినియోగంపై ఉన్న మక్కువను కొందరు తప్పుదోవ పట్టించారనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవడాన్ని పాలనలో భాగం చేశారు. ఈ క్రమంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడంలో రికార్డు స్థాయిలో సానుకూల ప్రజాభిప్రాయలు వచ్చినట్టు నివేదికలు అందేవి.తుఫానులు, ప్రకృతి విపత్తులు, నష్ట పరిహారం, పంటల నష్టం, రైతు సాయం వంటి ఏ విషయంలోనైనా 80శాతం అనుకూల ఫలితాలు వచ్చేవి. వాటిని ముఖ్యమంత్రి కూడా పరిగణలోకి తీసుకునే వారు. ప్రభుత్వం తలపెట్టిన ఏ కార్యక్రమంపై అయినా ఐవీఆర్ఎస్ , ప్రజాభిప్రాయ సేకరణ, సంతృప్తి స్థాయిలో ప్రజల మద్దతు తతంగం కొనసాగేది. క్షేత్ర స్థాయిలో పరిస్థితులకు ఈ ప్రజాభిప్రాయాలకు ఏమాత్రం పొంతన ఉండేది కాదు. ఈ పొరపాటు ఎక్కడ జరుగుతుందనేది కూడా గుర్తించలేకపోయారు.మెరుగైన పౌర సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇటీవల నిర్ణయించారు. ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని, ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో పాటు క్షేత్ర స్థాయిలో సిబ్బంది పనితీరు ఇబ్బందులు తప్పడం లేదు.ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఐవిఆర్ఎస్ పద్ధతిలో ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకుంటోంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ ఐవిఆర్ఎస్ కాల్స్ వెళతాయి.ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా.....దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్నారు.పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు.ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే.. వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగు పరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్ కు ప్రజలు ఒపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్ కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు.ఈ క్రమంలో పబ్లిక్ గ్రివెన్స్‌లో ప్రజలు అందించిన ఫిర్యాదులు పరిష్కరించేసినట్టు ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయి. ఫిర్యాదులు పరిష్కరించకపోయినా, యథాతథంగా అలాగే ఉన్న వాటిని కూడా గ్రివెన్స్ రిడ్రెస్డ్ క్యాటగిరీలో చేర్చేస్తున్నారు. ఫిర్యాదుల్ని నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించాలనే నిబంధనలు ఉండటంతో పరిష్కారమైనా లేకపోయినా అర్జీలను ముగిస్తున్నారు. దీంతో ఇదంతా ప్రహసనంగా మారింది.

# ఫైల్స్ రెడీఅవుతున్నాయి...

## రుషికొండ నుంచి అనంత వరకు

గుంటూరు, డిసెంబర్ 7, ఐదేళ్ల వైసీపీ పాలనలో అడ్డూఅదుపు లేకుండా కబ్జాలు, సెటిల్‌మెంట్లు, వసూళ్ల దందా నడిచిందంటున్నారు కూటమి నేతలు. తాడేపల్లిలో మకాం వేసి చక్రం తిప్పిన పెద్దల నుంచి గల్లీ నేతల వరకు అందరి అరాచకాల ఫైల్స్ రెడీ చేస్తున్నామని అంటున్నారు. సిట్ దర్యాప్తు మొదలుపెట్టి..అందరికీ లెక్క పెట్టి మరీ వడ్డీతో సహా గట్టిగానే ఇచ్చి పడేస్తామని అంటున్నారు. గన్ చూపించి ఆస్తులు రాయించుకున్నారన్న ఆరోపణల నుంచి.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కబ్జాలు, దందాలు చేసిన కిందిస్థాయి నేతల వరకు అందరి లెక్కలు తీస్తున్నామంటోంది ప్రభుత్వం. ఎంత విధ్వంసం జరిగిందో త్వరలోనే ప్రజల ముందు వాస్తవాలను పెడుతామంటున్నారు లీడర్లు.ఐదేళ్లలో జరిగిన అక్రమాలు, ఆక్రమణల గుట్టు రట్టు చేసేందుకు..సీఎం ఆదేశాలతో రెండు నెలల కిందటే విజిలెన్స్ విభాగం రంగంలోకి దిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వెళ్లి..ఇతర విభాగాల అధికారులతో కలిసి..కబ్జాలు, దందాల లెక్కలపై విజిలెన్స్ సిబ్బంది ఆరా తీశారట. రెండు నెలల పాటు ఫీల్డ్ వర్క్ చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇన్ డిటేయిల్ దర్యాప్తు కోసం సిట్‌ను నియమించి బాధితులకు న్యాయం చేయాలని భావిస్తోందట ప్రభుత్వం.అధికార అండతో మాఫియా తరహా డీల్స్ జరిగాయట. రాష్ట్రస్థాయిలో గనులు, పోర్టులు, డిస్టిలరీలు, సెజ్‌లు, హోటళ్లు, రిసార్టులు..ఇలా ఒక్కటేమిటి..ఎక్కడ ఆదాయం ఉంటే అక్కడ అడుగు పెట్టి..అసలు వాటాదారులను, యజమానులను తరిమేశారన్న ఆరోపణలున్నాయి. ఇక జిల్లాస్థాయిలో కూడా ఎక్కడికక్కడ వైసీపీ నేతలు తమ అనుచరగణంతో చెలరేగిపోయారట. భూకబ్జాలు, దందాలతో జనాలను హింసించారట.కూటమి ప్రభుత్వానికి వందలూ, వేల సంఖ్యలో ఫిర్యాదుదారులు రావడంతో ఆరా తీస్తే ఒక్కో దారుణం బయటపడుతోందట. అప్పటి బాధితులందరికీ ఇప్పుడు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారట. వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి..బాధితులకు న్యాయం చేయడంతో పాటు..కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేసిన వాళ్లను వదిలిపెట్టొద్దని ఆర్డర్స్ ఇచ్చేశారట. విశాఖలో ప్రైవేటు భూముల ఆక్రమణ నుంచి అనంతపురంలో కియాకు బెదిరింపుల దాకా..చాలా అంశాలు విజిలెన్స్ రిపోర్టులో ఉన్నట్లు చెబుతున్నారు.రుషికొండ విధ్వంసం, గుడివాడ క్యాసినో, కాకినాడలో బియ్యం దందా, గోదావరి జిల్లాల్లో భూఆక్రమణ, గుంటూరులో ఆగడాలు..ఇలా క్రైమ్ ఫైల్స్ గోదాములే నిండిపోతున్నాయట. గ్రామస్థాయి భూకబ్జాల నుంచి రాష్ట్రస్థాయిలో జరిగిన అరాచకాలు..దందాల తీరు, తీవ్రత చూసి ఉన్నతాధికారులే షాక్ అయినట్లు తెలుస్తోంది. కళ్లుతిరిగేలా సాగిన ఈ క్రైమ్‌పై సినిమా తీస్తే పది స్వీక్వెల్‌లూ కూడా సరిపోవనట. సీరియల్ తీయాలంటే వందల ఎపిసోడ్లు కావాలని, వెబ్ సిరీస్ అయితే ఎన్ని సీజన్లు తీసినా అరాచకం ఫైల్స్ మాత్రం కొలిక్కిరాదంటున్నారు. సిట్ దర్యాప్తు స్టార్ట్ చేసి ఒక్కో జిల్లాలో ఒక్కో నేత వ్యవహారం ఏంటో త్వరలోనే బయటపెట్టబోతున్నారట.

# మలుపులు తిరుగుతున్న వివేక కేసు

కడప, డిసెంబర్ 7, వైఎస్ వివేకానందరెడ్డి కేసు అనేక మలుపులు తిరుగుతోందా? ఒకేసారి సుప్రీంకోర్టులో ఎందుకు రెండు పిటిషన్లు దాఖలు అయ్యాయి? నిందితులు మళ్లీ జైలుకి వెళ్లడం ఖాయమా? న్యాయస్థానం తీర్పు ఏ విధంగా ఉండబోతోంది? ఇవే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో నిందితుడిగా భావిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది వైఎస్ సునీత. శుక్రవారం ఆ పిటీషన్ సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందుకొచ్చింది. దీనిపై విచారణ జరిగిన సుప్రీంకోర్టు, సీబీఐతోపాటు భాస్కర్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది.భాస్కర్ రెడ్డి తరపున వాదనలు ఏ విధంగా ఉండబోతున్నాయి. అనారోగ్య సమస్యలు చూపిస్తూ న్యాయస్థానం నుంచి బెయిల్ పొందారు భాస్కర్‌రెడ్డి. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ ఇదే వరకే సీబీఐ, సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో ఆయన బెయిల్ రద్దుపై రెండు పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.మరోవైపు వివేకానంద కేసును ఏపీ సర్కార్ దర్యాప్తు చేస్తోంది. ముఖ్యంగా ఒకప్పటి వివేకా పీఏ కృష్ణారెడ్డిని పోలీసులు విచారించారు.

ఆయన చెప్పిన విషయాలను రికార్డు చేశారు. ఆ తర్వాత ఈ కేసులో మరో నలుగురు జగన్ బావమరిది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డితోపాటు అవినాష్ బాబాయ్ మనోహర్ రెడ్డి, తమ్ముడు అభిషేక్ రెడ్డి, వైఎస్సార్ ట్రస్టు ఛైర్మన్ జనార్ధన్ రెడ్డిలకు నోటీసులు జారీ చేశారు పోలీసులు.గురువారం విచారణకు రావాలని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఆయా వ్యక్తులు దుమ్మా కొట్టారు. దీంతో పోలీసులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. గతేడాది డిసెంబర్‌లో కృష్ణారెడ్డి ఫిర్యాదుతో వివేకా కూతురు, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసు నమోదు అయ్యింది. అయితే కొద్దిరోజుల కిందట ఈ కేసు విచారించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం, ఆపై నోటీసులు జారీ చేయడం చకచకా జరిగింది.

# మద్యం మత్తులో హత్య!

పెద్దపల్లి జిల్లాలో దారుణం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్(50)ని తన మిత్రుడు మద్యం మత్తులో హత్య చేశాడు. నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం సేవించి ఉన్న ఇద్దరి మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది. దీంతో బండరాయితో తలపై కొట్టడంతో శ్రీనివాస్ మరణించాడు. బసంత్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నారు

# దూకుడే బలం...

## బలహీనతగా మారకుండా చూసుకోవాలి


కాకినాడ, డిసెంబర్ 7, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సుదీర్ఘ కల నెరవేరింది. ఆయన అనుకున్నది అనుకున్నట్లుగానే ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిబింబించాయి. త్యాగాలకు సిద్ధమయి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తన ధ్యేయమని చెప్పిన పవన్ కల్యాణ్ అన్న మాట ప్రకారం నిలబెట్టుకున్నారు. సీట్లు చూడలేదు. కేంద్రంలో మంత్రి పదవులు ఆశించలేదు. రాష్ట్రంలో మంత్రి పదవులు ఇన్ని ఇచ్చారన్న అసంతృప్తి ఎంత మాత్రం లేదు. ప్రజలకు ఏదో చేయాలన్న తపనతోనే పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన సన్నిహితులు కూడా చెబుతున్నారు. దీంతోపాటు ఈ ఎన్నికల్లో నెగ్గడానికి తనకంటూ ఒక వ్యూహం ఉందని చెప్పిన పవన్ కల్యాణ్ అంతా తన వ్యూహం ప్రకారమే ముందుకు వెళ్లారు. ఎన్ని సీట్లు తీసుకున్నామన్నది కాదని, ఎన్ని గెలిచామన్న ఆయన మాటను నిజం చేస్తూ స్ట్రయికింగ్ రేటు వంద శాతం వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో జనసేన 21 స్థానాల్లో బరిలోకి దిగి అన్నింటిలో విజయం సాధించడంలో పవన్ కల్యాణ్ పాత్రను ఎవరూ కాదనలేరు. కూటమి విజయంలో ఆయన పోషించిన భూమికను కూడా ఎవరూ తోసిపుచ్చలేరు. ఎందుకంటే ఎన్ని విమర్శలు వచ్చినా.. ఎన్ని ట్రోలింగ్ లు ఎదురయినా సరే పవన్ కల్యాణ్ మాత్రం అదరలేదు. బెదరలేదు. లక్ష్యం వైపు చూశారు. దానినే గురి చూసి కొట్టగలిగారు. సరే ఉప ముఖ్యమంత్రి పదవి వచ్చిందని సంతోషపడాలా? లేదా? అన్నది పక్కన పెడితే ఆయన అసలు టార్గెట్ మాత్రం రీచ్ అయినట్లే అని అనుకోవాలి. ఎందుకంటే ఆయన పార్టీని పదేళ్ల నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. ఎందరో పార్టీని వీడిపోయినా లెక్క చేయలేదు. వెళ్లిన వాళ్లు వెళతారు.. ఉన్నవాళ్లు ఉంటారు అన్న తరహాలోనే ఆయన తన రాజకీయాన్ని కొనసాగించారు తప్పించి నేతలు వెళ్లి పోయారన్న దిగులు చెందలేదు. పవన్ కల్యాణ? ఆవేశ పరుడు. ఇది అందరూ ఒప్పుకోవాల్సిన నిజం. ఎందుకంటే ఆయనకు ప్రేమ వచ్చినా.. ద్వేషం వచ్చినా మనసులో దాచుకోలేరు. అలాంటి మనస్తత్వం కాదు. ఏదైనా బయటకు ఉన్నది ఉన్నట్లు కక్కేసే వ్యక్తిత్వం ఉన్న నేత కావడంతోనే ఆయనను ప్రేమించే వాళ్లు భయపడుతున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. చంద్రబాబు నాయుడుతో పాటు మరో 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ భవిష్యత్ లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఎలా ఉంటాయో ముందే ఊహిచలేం. ఎందుకంటే... చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రయోజనాలు ఎంత ముఖ్యమో.. అదే సమయంలో పార్టీ పదికాలాల పాటు ఉండాలన్న ఉద్దేశ్యం కూడా అంతే స్థాయిలో ఉంటుంది. ఈ పరిస్థితుల్లో కొన్ని నిర్ణయాలు పవన్ మనసును నొప్పించినా ఆయన బయటపడకుండా ఇంటర్నల్ మీటింగ్ లలోనే పరిష్కరించుకోవాలన్న సూచనలు వెలువడుతున్నాయి.ఎందుకంటే కూటమి ప్రభుత్వంలో నిర్ణయాలు సమిష్టిగా జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని నిర్ణయాలు రాజకీయపరమైనవి ఉంటాయి. వాటిని చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవాల్సి ఉంటుంది. తన పార్టీ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర్ణయాలను పవన్ విభేదించవచ్చు. అభ్యంతరాలు తెలియజేయవచ్చు. అయితే అది నాలుగు గోడల మధ్యనే జరగాలి తప్పించి బయటకు వస్తే కూటమి నవ్వుల పాలవుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. చంద్రబాబు నాయుడు అనుభవం ఉన్న నేత కాబట్టి ఆచితూచి నిర్ణయం తీసుకుంటారు. అందులో ఎలాంటి సందేహం లేదు. ఏదైనా ఒత్తిడికి లోనై నిర్ణయం తీసుకున్నా ఆయనను మెప్పించి ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా చూడాలి తప్పించి నేరుగా ఫైర్ అవ్వకూడదన్నది ఆయన అభిమానులు ఆశిస్తున్నారు. ఆయన మనసెరిగిన వారు చెబుతున్నదిదే. అందుకే కొన్ని విషయాలు చూసీ చూడనట్లు వదిలేస్తేనే రాజకీయంగా ఎదుగుతారు. పట్టుకుని లాగితే అసలుకే నష?టం వస్తుందన్న విషయాన్ని కూడా పవన్ కల్యాణ్ గుర్తిస్తే మంచిదని ఆయన హితులు చెబుతున్నారు.

# తెరమీదకు రమణ ఆరాచకాలు

శ్రీకాకుళం, డిసెంబర్ 7,ఆంధ్రా రాజకీయాల్లో మరో అంశం సంచలనంగా మారింది. శ్రీకాకుళం జిల్లాలో ఇండియన్ ఆర్మీ కాలింగ్ వ్యవస్థాపకుడి ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఈ వ్యవహారంపై వైఎస్సార్సీపీ సంచలన ఆరోపణలు చేసింది. బసవ రమణ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి అనుచరుడని ఆరోపించింది.ఇండియన్ ఆర్మీ కాలింగ్ వ్యవస్థాపకుడు బసవ రమణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఆర్మీ కాలింగ్ సెంటర్ పేరుతో విద్యార్థులను చిత్ర హింసలకు గురిచేస్తున్న వీడియో వైరల్ అవుతోంది. ఈ వ్యవహారం ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకుంది. తాజాగా ఈ అంశంపై వైఎస్సార్సీపీ సంచలన ఆరోపణలు చేసింది. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అనుచరుడి ఘరానా మోసం బట్టబయలు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ అనే సెంటర్‌ను స్థాపించి.. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ.. ఒక్కొకరి దగ్గర నుంచి రూ.5-10 లక్షల వరకూ బసవ రమణ వసూళ్లకు పాల్పడ్డాడు. శిక్షణ పేరుతో సెంటర్‌కి వచ్చిన అమ్మాయిల గదుల్లో సీక్రెట్ కెమెరాలు పెట్టి వీడియోలు రికార్డ్ చేశాడు. వాటిని అడ్డుపెట్టుకుని స్నేహితులతో కలిసి అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తున్నాడు' అని వైసీపీ ఆరోపించింది.'బసవ రమణ వీడియోలు తీస్తున్న విషయాన్ని అమ్మాయిల ఇంట్లో చెప్పిన నలుగురు కుర్రాళ్లని బంధించి.. చిత్రహింసలకు గురిచేశాడు. శ్రీకాకుళంలో మంత్రి రామ్మోహన్ నాయుడు పేరు చెప్పి.. బసవ రమణ దందాలు చేస్తున్నాడు. షాపింగ్ మాల్స్, బార్స్‌కి వెళ్లి బిల్లులు చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఎన్నో ఏళ్ల నుంచి ఇలా దుర్మార్గాలకి పాల్పడుతున్నాడు. అయినా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకర్‌కి సన్నిహితుడు. పాలన చేతగాకపోతే.. ఊరూరా ఇలాంటి దుర్మార్గులే రాజ్యమేలుతారు.. అనే దానికి ఇంతకంటే ఉదాహరణ కావాలా చంద్రబాబు?' అని వైసీపీ ట్వీట్ చేసింది.నిరుద్యోగ యువతను కోచింగ్ సెంటర్‌లో జాయిన్ చేయించుకొని.. వేధింపులకు గురిచేస్తున్న రమణ అరాచకాలు వెలుగులోకి చూస్తున్నాయి. ఉచితంగా ట్రైనింగ్ ఇస్తామని చెప్పి అభ్యర్థులను ఇబ్బందులు పెడుతున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వెంకట రమణ పేరుకే కోచింగ్ ఉచితమని ప్రకటనలు చేస్తారని.. అభ్యర్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తారని టాక్ ఉంది. తన సొంత పనులు అభ్యర్థులతో చేయించుకుంటారని అంటున్నారు.

# చెరువులోకి దూసుకుపోయిన కారు
## ఐదుగురు యువకులు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లాలో తీవ్ర విషాదం జరిగింది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. చెరువులో మునిగి ఐదుగురు యువకులు మృతి చెందారు. హైదరాబాద్ నుంచి భూదాన్ పోచంపల్లికి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మృతులు హైదరాబాద్ ఎల్బీ నగర్ కు చెందిన వంశి (23), దిగ్నేశ్ (21), హర్ష (21),బాలు (19), వినయ్ (21) లుగా గుర్తించారు. మృతదేహాలను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### పవన్ పై విజయసాయి ప్రశంసలు

విజయవాడ, డిసెంబర్ 7, పవన్ ను ఒక నాయకుడిగా కూడా గుర్తించేవారు కాదు వైసిపి నేతలు. చాలా తేలిగ్గా తీసుకునేవారు. చులకనగా మాట్లాడేవారు. అటువంటిది ఇప్పుడుచాలా గౌరవంతో మాట్లాడుతున్నారు.నిన్నటి వరకు వారి దృష్టిలో పవన్ కళ్యాణ్ ఒక ఫెయిల్యూర్ నాయకుడు. రెండు చోట్ల ఓడిపోయిన అసమర్ధ నాయకుడు.రాజకీయ అజ్ఞాని. ప్యాకేజీ స్టార్. మూడు పెళ్లిళ్లు చేసుకున్న వాడు.. ఇలా అన్నది ఎవరో తెలుసు కదా. పవన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు వైసీపీ నేతలు . అయితే ఇప్పుడు అదే పవన్ ను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఇటీవల పవన్ ను ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలు, ట్వీట్స్ చూస్తుంటే వైసీపీ నేతలు అభిప్రాయాలను మార్చుకున్నట్లు కనిపిస్తోంది. వైసిపి ముఖ్య నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశిస్తూ తాజాగా చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. జాతీయస్థాయిలో ఉన్న పాపులారిటీ, వయస్సును పరిగణలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని లీడ్ చేసే సామర్థ్యం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఉందంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. యువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు 75 ఏళ్ల వ్యక్తి సారధ్యం వహించడం సరికాదంటూ పరోక్షంగా చంద్రబాబు నాయుడు పై సెటైర్లు వేశారు. ఏపీలోని ఎన్డీఏ పార్టీ నేతల్లో అత్యంత ఆదర్శనీయమైన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని.. రాష్ట్రానికి నాయకత్వం వహించేందుకు కూటమి పార్టీ నేతల్లో పవన్ సరైన వ్యక్తి అని నమ్ముతానంటూ సాయి రెడ్డి ఈ ట్వీట్ చేశారునిన్ననే ఢిల్లీ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రశంసలతో ముంచేస్తారు విజయసాయిరెడ్డి. కాకినాడ పోర్టు వాటాదారుడు నుంచి బలవంతంగా వాటాలను సేకరించారని బాధితుడు విజయసాయిరెడ్డి పై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో సిఐడి లుకౌట్ నోటీసులు జారీచేసింది. విదేశాలకు వెళ్ళిపోకుండా ఉండేందుకు ముందస్తుగా నోటీసులు ఇచ్చింది. ఈ తరుణంలోనే విజయసాయిరెడ్డి ప్రవర్తనలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. అయితే ఆయన సడన్ గా పవన్ కళ్యాణ్ భజన మొదలుపెట్టడం విశేషం.అయితే ఒక్క విజయసాయి రెడ్డి కాదు.. మాజీ మంత్రి పేర్ని నాని సైతం పవన్ కళ్యాణ్ పై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకోవడం పై పవన్ కళ్యాణ్ గురించి నాని ప్రశంసలు కురిపించారు. అయితే పేర్ని నాని వ్యాఖ్యలలో ప్రశంసలతో పాటుగా సెటైర్లు కూడా ఉన్నాయి. తన శాఖ కాకున్నా తనిఖీలు చేస్తున్న పవన్ కళ్యాణ్ ను అభినందించారు. అదే సమయంలో ఒక్క షిప్ పరిశీలనకే పరిమితం కావడాన్ని తప్పు పట్టారు. అయితే ఎప్పుడు పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై, ఆయన వ్యక్తిగత జీవితం పై మాట్లాడే వైసిపి నేతల తీరులో మార్పు రావడం విశేషం.

# ఏడు లక్షల మంది ఆత్మహత్యలా....

విద్య ఎప్పుడో వ్యాపారంగా మారింది. తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, మంచి ర్యాంకు సాధించాలన్న తల్లిదండ్రుల ఆరాటమే కార్పొరేట్ కాలేజీలకు పెట్టుబడిగా మారింది. విద్యా వ్యాపారాన్ని పెంచి పోషిస్తోంది. ఈ ఇరువురి ఆటలో విద్యార్థులు సమిధలవుతున్నారు.చదువుకునే రోజులు పోయాయి.. చదువుకొనే రోజులు ఎప్పుడో వచ్చాయి. సౌకర్యాలు.. ర్యాంకులు, అనుభవం కలిగిన అధ్యాపకులను సాకుగా చూపి.. ఇష్టానుసారంగా కాలేజీలు ఓపెన్ చేస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. ఇందులో అడ్మిషన్ల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నాయి. తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ కాలుజీలో చేర్పిస్తే తమ పిల్లల భవిష్యత్ బాగుంటుందని భావిస్తున్నారు. ఇదే ఆరాటాన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు తమకు పెట్టుబడిగా మార్చుకుంటూ విద్యా వాప్యారాన్ని విస్తరిస్తున్నాయి. అందినకాడికి దోచుకుంటున్నాయి. మరోవైపు ఫీజులు తీసుకున్నాం కాబట్టి విద్యార్థుల సామర్థ్యానికి మించి చదువులపై ఒత్తిడి చేస్తున్నారు. తిట్టడం, కొట్టడం, అవమానించడం లాంటి ఘటనలు నిత్య కృత్యమయ్యాయి. ఇటు తల్లిదండ్రులకు ఏమీ చెప్పుకోలేక.. అటు చదవలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ఎక్కువ మంది నీట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థలు ఉంటున్నట్లు ఒక పరిశీలనలో తేలింది.గణాంకాల ప్రకారం, చదువుకుంటోన్న విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్య ఉంటుంది. ఈ నగరంలో తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఒంటరిగా జీవించడం అంత తేలికైన విషయం కాదురోజూ కనీసం 13 నుంచి 14 గంటల పాటు చదువుకోవాల్సి ఉంటుంది. టాపర్లతో తీవ్రమైన పోటీ ఉంటుంది. ఇది విద్యార్థులను మరింత ఒత్తిడికి గురి చేస్తుంది.ప్రభుత్వ డేటా ప్రకారం, 2021 ఏడాదిలో భారత్‌లో 13 వేల మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. 2020 గణాంకాలతో పోలిస్తే, ఈ గణాంకాలు 4.5 శాతం ఎక్కువ.ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం సుమారు 7 లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు.15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు ఉండి చనిపోతున్న వారిలో ఆత్మహత్య నాలుగో ప్రధాన కారణంగా ఉంటోంది.పది రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక కట్టడి చేయాల్సిన పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారు.బీబీనగర్ మండలం పెద్దపలుగు తండాకు చెందిన భానోత్ తనూష్‌నాయక్ తల్లిదండ్రులు నగరానికి వలస వచ్చారు. కుషాయిగూడలో నివాసం ఉంటున్నారు. అన్నోజిగూడలోని నారాయణ జూనియర్ కలేజీలో తనుష్‌ను ఇంటర్ (ఎంపీసీ) ఫస్ట్ ఇయర్ లో చేర్పించారు. హాస్టల్ బాత్‌రూంలోకి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాలేదు. దీంతో విద్యార్థులు తలుపులు పగుల గొట్టి లోనికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. సిబ్బంది వెంటనే తనుష్‌ను ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తనుష్ ఫిట్స్‌తో చనిపోయాడని యాజమాన్యం బుకాయిస్తోంది. ఒత్తిడి కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం చిన్న తండాకు చెందిన ప్రజ్ఞారెడ్డి ప్రగతినగర్‌లోని ఎస్‌ఎస్‌ఆర్ ఇంపల్స్ ఐఐటీ గల్స్ క్యాంపస్‌లో ఎంపీసీ సెకండియర్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లో ఉంటోంది. సోమవారం ఉదయం 9:30 గంటలకు తాను ఉంటున్న హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది. యాజమాన్యం విషయం దాచి మతదేహాన్ని హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించింది. ప్రజ్ఞరెడ్డి మతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుందా లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.జిల్లా కోదాడలోని స్నేహ నర్సింగ్ కళాశాలలో అసోం రాష్ట్రానికి చెందిన నర్గీస్ పర్వీన్ బీఎస్సీ సెకండియర్ చదువుతోంది. కాలేజీ ఫీజు చెల్లింపు ఆలస్యమైంది. దీంతో యాజమాన్యం విద్యార్థినిపై ఫీజు కోసం ఒత్తిడి చేసింది. దీంతోకాలేజీ హాస్టల్‌లోని తన గదిలో శానిటైజర్ తాగింది. గమనించిన సహచర విద్యార్థులు సూర్యపేట ఆస్పత్రికి తరలించగా కోలుకుంటోంది.స్మార్ట్‌ఫోన్లు ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంటున్నాయి. కొంతమంది పిల్లలు వాటిని దుర్వినియోగం చేస్తున్నారు. ఇంటర్నెట్‌కు బానిసలుగా మారుతున్నారు.దీని వల్ల, కొందరు క్లాస్‌లకు బంక్ కొడుతున్నారు. దీంతో ఇతర పిల్లలతో పోలిస్తే వెనుకబడి పోతున్నారు. పిల్లలు వెనుకబడిపోయినప్పుడు డిప్రెషన్‌లో కూరుకుపోతున్నారు. ఆ తర్వాత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఇక్కడ కోచింగ్ చాలా వేగంగా ఇస్తారు. ఒకవేళ ఒకటి లేదా రెండు మూడు రోజులు క్లాస్‌లకు వెళ్లకపోయినా, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లు చెబుతున్న పాఠాలను వారు అందుకోలేకపోతారు.” సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు.200 నుంచి 300 వరకు విద్యార్థులున్న క్లాస్‌లు ఒకసారి వెనుకబడితే, ఆ సిలంబస్‌ను అందుకోవడం అంత తేలికైన విషయం కాదు.దీంతో మానసిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోతుంది. ఈ ప్రభావం టెస్ట్‌లపై కనిపిస్తోంది. ఇది విద్యార్థులలో మరింత ఒత్తిడిని పెంచుతోంది.నిపుణలు చెబుతున్న ప్రకారం, కోటాలో చదువుకుంటోన్న చాలా మంది విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్యలో ఉంటుంది. వారి జీవితాల్లో ఇది చాలా కీలకమైన సమయం. కానీ, వాస్తవంగా వారింకా పిల్లలే.పిల్లలు ఇక్కడికి వచ్చే సమయం, శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందే దశ. హార్మోనల్ మార్పులు కూడా అప్పుడే వస్తాయి” అని డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు. పిల్లల మనస్సులో ఏముందో తల్లిదండ్రులు తెలుసుకుంటూ ఉండాలి. వారితో ఎక్కువ సేపు గడపాలి, మాట్లాడాలి. దీంతో పిల్లలు వారి మనస్సులోని భావనలను బయటికి చెబుతారు” అని నిపుణులు సూచించారు.

# అర్థం కానీ సుజనా అంతరంగం

విజయవాడ, డిసెంబర్ 7, ఏపీలో రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రాలేదు. వైసీపీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు రాజీనామాతో ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. ఏపీలో కూటమి ఏకపక్ష విజయం సాధించడంతో.. ఇక్కడ రాజ్యసభ ఎన్నికలు సైతం ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. వైసీపీ 11 స్థానాలకే పరిమితం కావడంతో ఆ పార్టీకి చాన్స్ లేకుండా పోయింది. అయితే కూటమిలో రాజ్యసభ పదవుల ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.రోజుకో వార్త తెరపైకి వస్తోంది.టిడిపికి రెండు, బిజెపికి ఒకటి అన్నట్టు ప్రచారం జరుగుతోంది. టిడిపికి సంబంధించి బీద మస్తాన్ రావుకు మరోసారి ఛాన్స్ దక్కి అవకాశం ఉంది. ఇంకోవైపు కృష్ణయ్య బిజెపి వైపు వెళ్తుండడంతో ఆ పార్టీ తరఫున మరోసారి నామినేట్ అవుతారని తెలుస్తోంది. ఇంకో పదవి టిడిపి నేత సానా సతీష్ కు ఇస్తారని సమాచారం. అయితే ఇప్పుడు తాజాగా మరో పేరు తెరపైకి వచ్చింది. ఆయనే కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి.ఆయన సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కేంద్రమంత్రి కావాలన్నది ఆయన కోరిక. కానీ ఈసారి ఆ చాన్స్ లేకుండా పోయింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు సుజన. మంత్రి పదవి దక్కలేదు. ఒక సామాన్య ఎమ్మెల్యేగా మిగిలి పోవడంతో ఆయనలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. ఈ తరుణంలో అందర్నీ ఒప్పించి రాజ్యసభకు వెళ్లాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు సుజనా చౌదరి. రెండుసార్లు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. 12 సంవత్సరాలు పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 2022 వరకు అదే పదవిలో ఉన్నారు. కేంద్రమంత్రిగా కూడా వ్యవహరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడితో పాటు కేంద్ర మంత్రి కావాలన్నది సుజనా చౌదరి ఆలోచన. అయితే ఈసారి ఎమ్మెల్యే అయితే చంద్రబాబు సర్కార్లో మంత్రి పదవి పొందవచ్చు అని ఆలోచన చేశారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు ఛాన్స్ దక్కలేదు.అనవసరంగా ఎమ్మెల్యేగా పోటీ చేశానన్న బాధ ఆయనలో ఉంది. అందుకే ఇప్పుడు రాజ్యసభకు వెళ్లాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఆయన రాజ్యసభకు వెళితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.అదే జరిగితే ఉప ఎన్నిక అనివార్యం. అంత రిస్క్ చేసి వెళ్లగలరా అన్నది అనుమానం. అయితే చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు సుజనా చౌదరి. ఆయన పట్టు పడితే మాత్రం ఒప్పుకునే అవకాశం ఉంది.అయితే ఎప్పటికీ బిజెపి తరఫున కృష్ణయ్య పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. రెండో పదవి బిజెపికి టిడిపి వదులుకుంటుందా?అన్నది అనుమానమే. అటు రెండో పదవి పొందడంతో పాటు విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఉప ఎన్నికను ఎదుర్కోవడం అంత సామాన్యం కాదు. అందుకే సుజనా చౌదరి రాజ్యసభకు ఎంపిక అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి ఏం జరుగుతుందో తెలియాలి.

# మ్యూల్ అకౌంట్స్ పై ఆర్బీఐ దృష్టి

ముంబై, డిసెంబర్ 7, (న్యూస్ పల్స్) టెక్నాలజీ యుగంలో సైబర్ నేరగాళ్ల బెడద రోజురోజుకీ పెరిగిపోతోంది. అమాయకులే లక్ష్యంగా సొమ్ములు కొల్లగొట్టి మోసాలకు పాల్పడటమే కాదు.. ఆ సొమ్మును ఫేక్ అకౌంట్లకు మళ్లిస్తున్నారు. ఆయా ఖాతాల నుంచి సొమ్మును తమ అవసరాలకు వాడుకుంటున్నారు. ముఖ్యంగా నిరక్ష్యరాస్యులు, నిరుద్యోగులకు కమీషన్ ఆశ చూపి వారి పేరుతో ఖాతాలు తెరుస్తున్నారు. వీటినే మ్యూల్ అకౌంట్లు అంటారు. ఈ ఖాతాల్లోకి వెళ్లిన సొమ్మును గుర్తించడం, రికవరీ చేయడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో మ్యూల్ ఖాతాల ఏరివేతే లక్ష్యంగా ఆర్‌బీఐ మ్యూల్ హంటర్ డాట్ ఏఐని ప్రకటించింది. దీనిలో భాగస్వాములు కావాలని బ్యాంకులకు సూచించింది.ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సైబర్ నేరాలు, మ్యూల్ అకౌంట్ల అంశాన్ని ప్రస్తావించారు. సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మును దాచుకోవడానికి మ్యూల్ ఖాతాలను వినియోగిస్తున్నారని చెప్పారు. మ్యూల్ ఖాతాలు సహా వివిధ ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు జీరో ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ పేరిట ఆర్‌బీఐ హ్యాకథాన్ నిర్వహిస్తోందన్నారు. దాంతోపాటు ఏఐ, మెషిన్ లెర్నింగ్‌తో పనిచేసే మ్యూల్ హంటర్ డాట్ ఏఐ మోడల్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ దీన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తోందన్నారు శక్తికాంత దాస్.

# భార్గవరెడ్డిపై 13 కేసులు...

ఒంగోలు, డిసెంబర్ 7, సోషల్ మీడియా పోస్టింగ్స్ వ్యవహారంలో పెద్ద తలకాయలు భరతం పట్టేందుకు సిఐడి సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సోషల్ మీడియా పోస్టింగుల వివాదంలో పలువురిని అరెస్టు చేసినా ఎటువంటి ఫలితం లేదని భావిస్తున్న సీఐడీ తెర వెనుక పాత్రధారులపై దృష్టి సారించింది.

అసలు సోషల్ మీడియా పోస్టింగ్స్ వ్యవహారంలో తెర వెనుక ఉన్న పెద్దలు ఎవ్వరన్న దానిపై ఆరా తీస్తుంది. ఆ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవరెడ్డి పేరు ఫోకస్ అవుతుంది.సోషల్ మీడియా పోస్టింగుల వివాదంలో వైసీపీ రాష్ట్ర ఇన్చార్జ్ సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, వైసీపీ ప్రభుత్వ హయాంలో సోషల్ మీడియా వ్యవహారాలు పర్యవేక్షించిన సజ్జల భార్గవ్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వైసీపీ తరఫున కీలక పాత్ర పోషించిన ఆయనపై వరుసగా రాష్ట్రంలో కేసులు నమోదు అవుతున్నాయి. ఏపిలో ఇప్పటి వరకు నమోదైన ఎనిమిది కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం భార్గవరెడ్డి ప్రయత్నిస్తున్నారు. హైకోర్టును ఆశ్రయించిన ఆయన తాజాగా ఇదే కేసుల్లో సుప్రీంకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు.అయితే సజ్జల భార్గవరెడ్డి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టులోనే తేల్చుకోవాలంటూ స్పష్టం చేసింది. ఆ పిటిషన్లను హైకోర్టు ఎల్లుండి విచారించనుంది. మరోవైపు రోజుకి రోజుకి రాష్ట్ర వ్యాప్తంగా భార్గవ్ రెడ్డిపై కేసులు నమోదు అవుతున్న సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు 13 పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదయ్యాయి. సోషల్ మీడియా పోస్టింగ్ వ్యవహారంలో భార్గవ్ రెడ్డి సూత్రధారని పోలీసులు గుర్తించారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సజ్జల భార్గవరెడ్డి ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలను నియమించి ఎడిటెడ్ ఫోటోలు, మార్ఫింగ్ వీడియోలు, బూతు కంటెంట్‌తో పోస్టింగులు పెట్టించారని రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భార్గవ్ రెడ్డి అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. తన న్యాయవాదువలతో ముందస్తు బెయిల్ కోసం పిటీషన్లు వేయిస్తున్నారు. అతని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా పోస్టింగ్ వ్యవహారాన్ని కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో పోస్టింగ్స్ వ్యవహారంలో తెరవెనక సూత్రధారులు, పాత్రధారులు ఎవరు అనే కోణంలో సీఐడీ దర్యాప్తు చేస్తోంది. భార్గవ్ రెడ్డి ఆచూకీలు లభ్యం కాకపోవడంతో ఆయన పైన లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి విదేశాలకు పారిపోకుండా చర్యలు తీసుకున్నారు.మరోవైపు భార్గవ్ రెడ్డి ఆచూకీ కోసం వైసీపీ నేతలు, సజ్జల సన్నిహితులను, భార్గవ్ డ్రైవర్‌తో పాటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా పని చేస్తున్న వారందరినీ పిలిచి పోలీసులు విచారిస్తున్నారు . ఇప్పటికే 50 మందికి పైగా సోషల్ మీడియా కార్యకర్తలపై సిఐడి కేసు నమోదు చేసింది. వారిని విచారించి వారి వివరాలు నమోదు చేసుకొని, వారి బ్యాంకు ఖాతాలను పరిశీలించడంతో పాటు, ఎవరు ఈ పోస్టింగులు వ్యవహారంలో ఉన్నారు , ఎవరి ఆదేశాలతో సోషల్ మీడియా వేదిక పోస్టులు పెట్టారు.

మార్ఫింగ్ ఫోటోలు ఎవరు ఇచ్చారు, ఎడిట్ చేసిన వీడియోలను ఎవరు పంపారు అని ఆరా తీస్తున్నారు.అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల సోషల్ మీడియా పోస్టింగ్స్ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆ క్రమంలో మరింత అలెర్ట్ అయిన పోలీసులు సజ్జల భార్గవ్ కోసం గాలింపు ముమ్మరం చేశారు . మరి ఈ వ్యవహారంలో అతనికి హైకోర్టులో ఊరట లభిస్తుందో? లేకపోతే ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందో? చూడాలి.

# మంత్రులకు హాఫ్ ఇయర్లీ పరీక్షలు...

విజయవాడ, డిసెంబర్ 7, కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులకు అర్ధసంవత్సరపు పరీక్షలు ముగుస్తున్నాయి. అంటే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి కానుంది. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పుడు దానిపై సహజంగానే ప్రజల్లో భారీ అంచనాలు ఉంటాయి. నిర్ణీత కాలం సర్కారుపై ప్రజలు సానుకూల ధోరణితోనే ఉంటారు. అయితే ఇప్పుడు మంత్రుల హనీమూన్ పీరియడ్ పూర్తవుతుంది. ఆ క్రమంలో మంత్రుల ప్రోగ్రెస్‌పై సీఎం చంద్రబాబు రిపోర్ట్ కోరారంట. దాంతో మంత్రుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయంట. ఈ ఆరు నెలల పరీక్షల్లో పాస్ అయ్యేది ఎవరు?ఏపీలో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి డిసెంబరు 12తో ఆరు నెలలు నిండుతున్నాయి. అంటే హనీమూన్ కంప్లీటెడ్ అన్న మాట. ఏ ప్రభుత్వం మీద కొత్తగా ఏర్పడినప్పుడు ప్రజల అంచనాలు, ఆశలు భారీగానే ఉంటాయి. తొలి ఆరు నెలలు ఆశావహ ధృక్పధంతో ఎదురుచూస్తారు. ప్రభుత్వ పనితీరును సానుకూల ధోరణిలోనే చూస్తూంటారు.అయితే తర్వాత పాలన ఎలా సాగుతుంది అన్నది ప్రజలు కూడా రివ్యూస్ చేస్తారు. ప్రజల రివ్యూస్ ఎలా ఉన్నా ప్రభుత్వ పెద్దలు కూడా తమ వంతు సమీక్షలు ఎప్పటికపుడు చేసుకుంటూ ఉంటారు. ఆ విషయంలో రాజకీయంగా ఢక్కామెక్కీలు తిన్న చంద్రబాబుకు ఎవరూ చెప్పాల్సిన అవసరం అయితే లేనే లేదు అని అంటున్నారు. ఆయన ప్రజల నాడిని ఎప్పటికపుడు పట్టుకోవడానికే చూస్తూంటారన్న అభిప్రాయం ఉంది.అదలా ఉంటే సీఎం చంద్రబాబు కేబినెట్ లో ఆయన కాకుండా 24 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో అరడజను మంది తప్ప అంతా కొత్త ముఖాలే ఉన్నారు. అందుకే బాబు మంత్రుల పనితీరు మీద ఎప్పటికపుడు అధ్యయనం చేస్తున్నారు. తనదైన పద్దతిలో రివ్యూస్ రెడీ చేయించుకుంటూ నివేదికలను తెప్పించుకుని వారికి తగిన సూచనలు చేస్తూ వస్తున్నారు.ఇక తాజాగా నిర్వహించిన కేబినెట్ సమావేశంలోనూ మంత్రులకు సీఎం దిశా నిర్దేశం చేసినట్లుగా తెలుస్తోంది. ఆరు నెలల పాలన ముగుస్తున్న నేపథ్యంలో ప్రతీ మంత్రి తన శాఖ పరిధిలో పనితీరు మీద నివేదికలు ఇవ్వాలని చంద్రబాబు అడిగారంట. అలాగే ఆయా శాఖల పరిధిలో వ్యవహారాలు, మంత్రుల పనితీరుపై తనదైన పద్ధతిలో సర్వేలు చేయిస్తూ నివేదికలు తెప్పించుకుంటున్నారంట. వాటినన్నిటినీ క్రోడీకరించి మంత్రులకు రానున్న రోజులలలో పనితీరుని మెరుగుపరచుకోవడానికి సూచనలు ఇస్తారని అంటున్నారు.మొత్తం మంత్రులలో కొందరు మాత్రమే తమ శాఖలలో పట్టు సాధిస్తున్నారని అంటున్నారు. మరి కొందరు నెమ్మదిగా గాడిలో పడుతున్నారన్న అభిప్రాయం ఉంది. కొందరు మంత్రులు మాత్రం ఇంకా ఏ, బీ, సీ, డీలో దశలోనే ఉండి అవగాహన పెంచుకోవడానికి చూస్తున్నారంట. దీంతో ఆరు నెలల పాలన పూర్తి అవుతున్న నేపథ్యంలో చంద్రబాబు మంత్రుల విషయంలో కాస్త సీరియస్ గానే వ్యవహరిస్తారంటున్నారు.ప్రభుత్వం పనితీరు అన్నది మంత్రులు ఎమ్మెల్యేల పనితీరు మీదనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అందుకే బాబు పదే పదే మంత్రులను తమ పనితీరుని మెరుగుపర్చుకోవాలని సూచిస్తున్నారుూ౯ౌ . ఏ మాత్రం తేడా వచ్చినా ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఆ క్రమంలో హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్‌లో మంత్రుల ప్రోగస్ రిపోర్టులు ఎలా ఉంటాయో చూడాలి.

# ఉద్యోగుల భర్తీలో ముందడుగు

హైదరాబాద్, డిసెంబర్ 7, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది పూర్తి కావొచ్చింది. అయితే ఈ సంవత్సర కాలంలో ఉద్యోగాల భర్తీకి పలు చర్యలు తీసుకుంది. టీజీపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసింది. కొత్తగా టీచర్లను రిక్రూట్ చేయగా.. మరోవైపు గ్రూప్ 1, 3 పరీక్షలను కూడా నిర్వహించింది.తెలంగాణలో రేవంత్ సర్కార్ కు ఏడాది పూర్తి కావొచ్చింది. డిసెంబర్ 9వ తేదీతో సంవత్సరం పూర్తి కానుంది. కీలకమైన హామీలతో ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్? అధికారంలోకి వచ్చింది. ఆ వెంటనే ఆరు గ్యారెంటీల హామీల అమలుకు చర్యలు చేపట్టింది. ఇదే సమయంలో ఉద్యోగాల భర్తీని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగానూ సంచలనం సృష్టించింది. కీలకమైన గ్రూప్స్ పరీక్ష పత్రాలు లీక్ కావటంతో చాలా ఎగ్జామ్స్ రద్దయ్యాయి. నిర్వహించిన పరీక్షలను కూడా రద్దు చేశారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేపట్టారు. అయితే యువతను తమవైపు తిప్పుకునేలా కాంగ్రెస్ పార్టీ కీలకమైన హామీలను ఇచ్చింది. నిరుద్యోగ డిక్లరేషన్ సభలను నిర్వహించి.. ఉద్యోగాల భర్తీపై కీలకమైన ప్రకటన చేస్తూ వచ్చింది.గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 సీట్లు సాధించి? తెలంగాణలో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఆరు గ్యారెంటీల్లో కొన్నింటిని పట్టాలెక్కించారు. అయితే ఉద్యోగాల భర్తీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్కార్? టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసే దిశగా చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వంలో నియమితులైన సభ్యులు రాజీనామా చేయటంతో కొత్త వారిని ఎంపిక చేసింది. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ఛైర్మన్ గా నియమించింది. ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుందితెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. గ్రూప్ 1 పోస్టుల భర్తీపై ఫోకస్ పెట్టింది. అప్పటికే రెండు సార్లు రద్దైన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వంలో 503 పోస్టులకు నోటిఫికేషన్ రాగా? కాంగ్రెస్ ప్రభుత్వం మరో 60 పోస్టులను కలిపింది. దీంతో పోస్టుల సంఖ్య పెరిగింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి కూడా అవకాశం కల్పించింది. ఇందుకు సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షలను పూర్తి ఫలితాలను కూడా ఇచ్చింది. ఇటీవలనే మెయిన్స్ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. ప్రస్తుతం మూల్యాంకనం జరుగుతోంది. ఫిబ్రవరి నాటికి ఈ పరీక్షల తుది ఫలితాలను ఇవ్వాలని సర్కార్ యోచిస్తోంది. మరోవైపు కీలకమైన గ్రూప్ 3 పరీక్షలను కూడా ప్రభుత్వం నిర్వహించింది. ఇదే నెలలో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనుంది. పరీక్ష తేదీలు కూడా ఖరారయ్యాయి. ఈ పరీక్షల ఫలితాలను కూడా వచ్చే ఏడాది ప్రకటించనుందిమరోవైపు తెలంగాణలోని రేవంత్ సర్కార్? ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీను నోటిఫికేషన్ జారీ చేసింది. నిర్ణయించిన షెడ్యూల్ లోపే మొత్తం ప్రక్రియను పూర్తి చేసింది. 11,062 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా? రాష్ట్ర వ్యాప్తంగా 2.45 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. కేవలం 56 రోజుల్లోనే డిఎస్సీ ఫలితాలు వెలువరించినట్లు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఎంపికైన వారికి హైదరాబాద్ వేదికగా నియామక పత్రాలను అందజేశారు.ఇక తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? వైద్యారోగ్యశాఖలో భారీగా రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్లు ఇచ్చింది. 732 ఫార్మాసిస్ట్ గ్రేడ్ 2 ఉద్యోగాల భర్తీకి పరీక్షలను కూడా పూర్తి చేసింది. ఫలితాలు రావాల్సి ఉంది. 2,322 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా.. గత నెలలోనే పరీక్షలు పూర్తయ్యాయి. ఈ ఫలితాలు కూడా రావాల్సి ఉంది. 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వగా.. పరీక్షలను పూర్తి చేసింది. ఈ ఉద్యోగాలకు సంబంధించిన ఫలితాలు కూడా రావాల్సి ఉంది. దాదాపు ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి అవుతుండగా.. త్వరలోనే నియామక పత్రాలను అందజేసేందుకు సర్కార్ సిద్ధమవుతోంది.ఇక గ్రూప్ 4 కు సంబంధించిన ఉద్యోగ నియామక ప్రక్రియను కాంగ్రెస్ సర్కార్ పూర్తి చేసింది. ఇటీవలనే ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసింది. గత ప్రభుత్వంలో పరీక్షలు నిర్వహించిన వాటి ఫలితాలను ప్రకటించి? వారికి కూడా నియామక పత్రాలు ఇచ్చింది. ఇందులో ఎక్కువగా గురుకులాలతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఉన్నాయి.ఏడాది కాలం పూర్తి అవుతున్న వేళ కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన విజయోత్సవాలు చేపట్టింది. ఈ సందర్భంగా పలు వేదికలపై మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి? ప్రభుత్వంలోకి వచ్చిన ఏడాది సమయంలోనే 55,143 ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్నారు. పాత నోటిఫికేషన్లలోని ఇబ్బందుల పరిష్కరించటంతో పాటు కోర్టుల్లో కేసులు పరిష్కరించి ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రస్తావించారు.మరోవైపు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్? నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ తో పాటు ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తమ ప్రభుత్వంలో చాలా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి రాత పరీక్షలు పూర్తి చేశామని.. కేవలం ఫలితాలు ప్రకటించిన కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవటం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ దుయ్యబడుతోంది.

## ఎక్కువ రేటుకే ఆ భూములను కొన్నాను

తుని కాకినాడ సెజ్ లో తాను మార్కెట్ రేటు కంటే ఎక్కువ ధరకే భూములు కొనుక్కున్నాను తప్ప.. ఏ రైతు నుంచీ లాక్కోలేదని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా వెల్లడించారు. కాకినాడ జిల్లా తునిలో మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపీలో ఉంటే భూములు కొనకూడదా అని తెలిపారు. దీనిపై బురద చల్లడం కోసమే ఎల్లో మీడియా కథనాలు రాస్తోందని ఆక్షేపించారు. సీఎం చంద్రబాబు అమరావతిలో, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ పిఠాపురంలో భూములు కొన్నారని మరి వారు ఏ రైతుల నుంచి ఆభూములు లాక్కున్నారని నిలదీశారు.

10 రోజుల్లోనే యనమల రామకృష్ణుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రెండు ఆస్తులు ఏ పేదల దగ్గర దోచుకున్నవో చెప్పాలని ఆయన తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు, కనీసం రూ.2 లక్షలు కూడా లేకపోతే, తుని నియోజకవర్గంలో ప్రముఖులు చందాలు వసూలు చేసి గెలిపించారని తెలిపారు. మరి అదే యనమల ఇప్పుడు భూములు ఎలా కొన్నారని, అంత ఆస్తి ఎలా సంపాదించారని నిలదీశారు...

## వైకాపా పథకం ప్రకారమే రేషన్ బియ్యం తరలింపు

కాకినాడ గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు.. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ..రేషన్ బియ్యం అక్రమంగా తరలించడంలో ప్రధాన సూత్రధారి అప్పటి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అతని తండ్రి భాస్కర్ రెడ్డి, తమ్ముడు వీరభద్రారెడ్డిలు వీరికి అప్పటి సీఎం జగన్ సహకరించాడని రేషన్ బియ్యం అందించే వాహనాలు ద్వారా వీటిని సేకరించి విదేశాలకు తరలించి అక్రమ వ్యాపారాలు చేశారన్నారు. కాకినాడ నగరంలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అక్రమాలు, అరాచకాలు చేశారన్నారు. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని ద్వారంపూడి అధికారంలో ఉండగా అతనిపై ఏ విధమైన కేసులు పెట్టేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు...

## తగ్గాడు... నెగ్గాడు...

హైదరాబాద్, డిసెంబర్ 7, కాంగ్రెస్ పార్టీకి ఎక్కడైనా శత్రువులు ఎవరో లేరు. సొంత పార్టీలో ఉన్న నేతలే శత్రువులు. ఆ పార్టీలో ఉన్న ప్రజాస్వామ్యం అలాంటిది. ముఖ్యమంత్రి దగ్గర నుంచి మంత్రుల వరకూ సామాన్యకార్యకర్త కూడా లెక్క చేయని పరిస్థితి ఒక కాంగ్రెస్ లోనే చూస్తుంటాం. ఎవరైనా విమర్శించవచ్చు. ఎంతటి ఆరోపణలైనా చేయొచ్చు. ఢిల్లీలో పెద్దల ఆశీర్వాదం ఉంటే నేరుగా మీడియాసమావేశాలు పెట్టి తిట్టిన తిట్టకుండా తిట్టినా అలాంటి నేతలపై ఎటువంటి చర్యలుండవు. అదీ కాంగ్రెస్. ఇది ఏ ఒక్క రాష్ట్రానికి మాత్రమే కాదు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కూడా సరిగా కంటి మీద కునుకు ఉండదు. ఏదో? ఒకపుల్ల పెడుతూనే ఉంటారు. ముఖ్యమంత్రులు తమ పదవులను కాపాడుకో?వడానికే సమయం వెచ్చించాల్సి వస్తుంది. ముందు పార్టీలో అసంతృప్తి లేకుంటే పాలన సజావుగా చేయవచ్చు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాత్రం ఇది కొరవడుతుంది. కాంగ్రెస్ కు ఇది కొత్త కాకపోయినా.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దీనికి ఒకింత బ్రేకులు వేశారు. వైఎస్ ప్రశాంతంగా పాలన చేయగలిగారు. మళ్లీ ఆ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా అందరినీ కలుపుకుని పోతూ పెద్దగా వ్యతిరేకత లేకుండా ఏడాది కాలం పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వహించింది రేవంత్ రెడ్డి అని చెప్పకతప్పదు. తెలంగాణ కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదు. అరవై ఏళ్లు దాటి.. హస్తినలో ఫుల్లు ఫామ్ లో ఉన్న నేతలు అనేకమంది ఉన్నారేవంత్ అందరినీ కంట్రోల్ చేసుకుంటూ పాలనను సజావుగా నడుపుకొస్తున్నారు. నిజానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరు ప్రకటించినప్పుడు ఎవరూ ఇలాంటి పరిస్థితి ఉంటుందని ఊహించలేదు. సీనియర్ నేతలు కాళ్ల కింద నిత్యం కట్టెలు పట్టి పదవి నుంచి ఆరునెలల్లోనే దించేస్తారనుకున్నారు. నిరంతరం దూకుడుగా ఉండే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తగ్గి తాను అందరి వాడినన్న భావన నేతల్లో కలిగించారు. కానీ రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం అందుకు భిన్నంగా జరుగుతుందని చెప్పాలి. సీనియర్ నేతలు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్, జీవన్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది నేతలు. నేరుగా ఢిల్లీతో సత్సంబంధాలను నెరపగల నేతలు. ఆర్థికంగా, సామాజికపరంగా కూడా బలమైన నేతలు. ఇక సీనియర్ నేత వీహెచ్ లాంటి వాళ్లు సయితం సైలెంట్ అయిపోయారు. అయితే రేవంత్ లో ఉన్నదీ, వారిలో లేనిది ఒక్క వాగ్దాటి మాత్రమే. రేవంత్ మాటలకు ఒకింత విపక్షాలుసయితం ఆలోచనలో పడతాయి. సబ్జెక్ట్ పై అనర్గళంగా తెలంగాణ ప్రజలకు అర్థమయ్యే రీతిలో మాట్లాడేది రేవంత్ రెడ్డి మాత్రమే. ఒకరకంగా చెప్పాలంటే కేసీఆర్ తర్వాత రేవంత్ కు మించిన తెలంగాణలో క్రౌడ్ పుల్లర్ లేరనే చెప్పాలి.అదే రేవంత్ కు ప్లస్ గా మారింది. అందరినీ కలుపుకుని పోతూ, ఎమ్మెల్యేల నుంచి అందరినేతలను కలుస్తూ ముఖ్యమంత్రిగా పార్టీలో సెంట్ పర్సెంట్ మార్కులు కొట్టేశారు. అసలు తెలంగాణ కాంగ్రెస్ ఇదేనా?అన్నఅనుమానం హైకమాండ్ కు బయలుదేరే అవకాశముంది. ఎందుకంటే ఏడాది నుంచి ఎలాంటి ఫిర్యాదులులేవు. ఢిల్లీ ప్రయాణాలు లేవు. పదవుల కోసం పైరవీలు లేవు. అంతా సైలెన్స్. కాంగ్రెస్ నేతల్లో 99 శాతం మంది రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారంటే పార్టీలో ఆయన చాలా వరకూ సక్సెస్ అయినట్లే చెప్పుకోవాలి. కోమటిరెడ్డి వెంకటరెడ్డివంటి నేతలే మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారంటే ఏ రేంజ్ లో రేవంత్ నేతలను దారికి తెచ్చారో అర్థం చేసుకోవచ్చు. మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, సీనియర్ నేతలకు ఎప్పటికప్పుడు అపాయింట్ మెంట్ ఇస్తూ రేవంత్ రెడ్డి ఏడాది కాలంలో తనపైన ఎలాంటి విమర్శలు పార్టీ నుంచి వినిపించకుండా చేస్తున్నారు. మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్ బాబులను పక్కన పె?ట్టుకుని తాను అనుకున్నది చేస్తున్నారన్నది ఎంత నిజమో... రేవంత్ కు కాంగ్రెస్ లో తిరుగులేని నాయకుడిగా ఏడాది నుంచి ఉన్నారన్నది కూడా అంతేనిజం.

## దొంగ మల్లన్న జాతరకు వేళాయెరా

కరీంనగర్, డిసెంబర్ 7,దేవుడిని భక్తితో కొలుస్తాం... కోరిన కోరికలు తీర్చాలని ఆరాధిస్తాం. కానీ జగిత్యాల జిల్లాలో దేవున్ని దొంగ మల్లన్నగా భావిస్తూ పూజిస్తారు. షష్టి మల్లన్నగా కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా ఇలవేల్పుగా విరజిల్లుతున్న దొంగమల్లన్న జాతర ప్రారంభమైంది.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగమల్లన్నగా.. షష్టి మల్లన్నగా పూజలు అందుకుంటున్నారు. ఏటా మార్గశిర మాసం శుద్ధపంచమితో మొదలుకొని షష్టిఏడు వారాలపాటు భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఉత్తరాన 62 కిలోమీటర్ల దూరంలో.. జగిత్యాల జిల్లాకు తూర్పున 12 కిలోమీటర్ల దూరంలో స్వామివారి ఆలయం ఉంది. ఈనెల 6 నుంచి 30 వరకు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి. భక్తిశ్రద్ధలతో దండివారంతో బోనాలు సమర్పిస్తారు.ఆలయంలో ఏటా మార్గశిరమాసం శుద్ధ పంచమి రోజున మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, దండివారం జాతర, నాగవెల్లితో మహావైభవంగా ప్రారంభమై మార్గశిర బహుళ త్రయోదశి చివరి రోజు వరకు షష్టిఏడు వారాలు జాతర సాగుతుంది. స్వామి వారికి ప్రీతికరమైన ఆది, బుధవారాల్లో జాతర భక్తులతో సందడిగా ఉంటుంది. భక్తులు మల్లన్నను దర్శించుకుని పట్నాలు వేసి బోనాలు సమర్పిస్తారు.స్వామివారి కళ్యాణం,దండి వారం, 9న సోమవారం నాగవెల్లి (పెద్దపట్నం), అగ్ని గుండాలు, 11నుంచి ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది. చివరి రోజు ఈనెల 30న సోమవారం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చండిహవనం, పూర్ణాహుతితో జాతర ముగుస్తుంది.దండి వారంతో ఈనెల 30 వరకు జరిగే జాతర సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తుంది. జగిత్యాలలోని పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో విక్రమ్, ఫౌండర్ ట్రస్టీ శాంతయ్య తెలిపారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మల్లన్నపేటలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. క్యూలైన్లు, పార్కింగ్ సౌకర్యంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

## వాయనాడ్ బాధితుల పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమ!

తిరువనంతపురం: వాయనాడ్ బాధితుల పునరావాసానికి తగినంత కేంద్ర సాయాన్ని అందచేయాలని పదే పదే అభ్యర్థిస్తున్నా కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి వైఖరి ప్రదర్శించడంపై కేరళ ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. తిరువనం తపురంలోని రాజ్‌భవన్ వద్ద, వివిధ జిల్లాల ప్రధాన కార్యాలయాల వద్ద వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ఆధ్వర్యంలో నిరసనలు జరిగాయి. రాజ్‌భవన్ వద్ద జరిగిన ఆందోళనలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, మహిళలతో సహా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ నిరసన తెలియచేశారు. కలపట్టాలో కూడా బాధితులు తమ నిరసనను తెలియచేశారు. కొండచరియలు కూలి పెను విషాదం సంభవించిన నేపథ్యంలో కేంద్రం సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పదే పదే కోరుతునే వుంది. పైగా, ఆనాటి సహాయక చర్యల్లో పాలు పంచుకున్న విమానాలకు అయిన బిల్లు రూ.153,47కోట్లను ఎస్‌డిఆర్‌ఎఫ్ నుండి కేంద్ర ప్రభుత్వం లాక్కుంది. కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన ఈ తీరు పట్ల కూడా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌భవన్ మార్చ్‌ను ప్రారంభిస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.గోవిందన్ ప్రసంగించారు. రాజ్యాం గపరమైన బాధ్యత లను నిర్వర్తించాల్సిందిగా పదే పదే కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించు కోవడం లేదన్నారు. దేశంలోనే ఇటువంటి కొండచరియలు విరిగిపడిన విపత్తుల్లో ఇది చాలా పెద్దదని, ఇప్పటికే ఈ విషాదం చోటు చేసుకుని నాలుగు నెలలు గడిచిపోయాయని, అయినా బాధితులకు ఆర్థిక సాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## చైనాకు చెక్... వయా భూటాన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 7, (న్యూస్ పల్స్' భూటాన్.. ఆసియాలోనే దేశమైనప్పటికీ.. అంతగా అభివృద్ధి ఉండదు. చెప్పుకునేందుకు పెద్ద దేశం కూడా కాదు. హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది కాబట్టి ప్రకృతి రమణీయత కట్టిపడేస్తుంది. పర్యాటకంగా పర్వాలేదు అనే స్థాయిలోనే ఉంది.భూటాన్ దేశం జిడిపిలో గాని.. ఎగుమతుల విషయంలో గాని.. రక్షణ రంగ విషయంలో గాని.. టెక్నాలజీ పరంగా గాని.. భారత్ తో పోటీ పడలేదు. పోటీపడే అవకాశం కూడా లేదు. కానీ ఈ దేశ రాజు జిగ్మే కేసర్ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ విశేషమైన ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటికీ నాలుగు సార్లు ఆయనను కలిశారు. ఈ ఏడాదిలో నరేంద్ర మోడీ ఎన్నిసార్లు అమెరికా అధ్యక్షుడిని కూడా కలవలేదు. చివరికి రష్యా అధినేత పుతిన్ తో కూడా భేటీ కాలేదు. అంత చిన్న దేశానికి రాజైన జిగ్మే కేసర్ కు మోడీ ఎందుకు అంత ప్రాధాన్యం ఇస్తున్నారు అనేది అంతుపట్టకుండా ఉంది. నరేంద్ర మోడీ రెండోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత ఒకసారి.. మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలి సారి భూటాన్ లోనే పర్యటించడం విశేషం. వాస్తవానికి భూటాన్ తో భారత వాణిజ్యం తక్కువే ఉంటుంది. అయితే ప్రతిసారీ మోడీ జిగ్మే కేసర్ భేటీ అయినప్పుడు పొరుగు దేశాల సహకారం కోసం మాత్రమే అని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే వీరిద్దరి భేటీల వెనుక ఏదో ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.సిలిగురి కారిడార్ ను చికెన్ నెక్ అని పిలుస్తారు. ఇది పశ్చిమ బెంగాల్ లోని సిలిగురి నగరం చుట్టూ విస్తరించి ఉన్నదారి. ఇది 20 నుంచి 22 కిలోమీటర్ల ఇరుకైన మార్గంలో ఉంటుంది. కాకపోతే ఇది భారతదేశంలోని ఏడు ఈశాన్య రాష్ట్రాలను కలుపుతుంది. ఈ కారిడార్కు రెండు పక్కల నేపాల్, బంగ్లాదేశ్ ఉన్నాయి. దీనికి చివరన భూటాన్ ఉంది. 1975లో భారత్ లో విలీనం అయ్యేనాటికి సిక్కిం ఈ కారిడార్ కు ఉత్తరం వైపున ఉండేది. సిలిగురి ప్రాంతం పశ్చిమ బెంగాల్ లో ఉంటుంది. ఇది తక్కువ వెడల్పుతో ఉంటుంది కాబట్టి చికెన్ నెక్ అని పిలుస్తుంటారు. అయితే చికెన్ నెక్ గా పేరుపొందిన ఈ దారిని గోట్ నెక్ గా మార్చుతారని వార్తలు వస్తున్నాయి. ఇందుకోసం భూటాన్ సహాయం భారత్ కోరినట్టు తెలుస్తోంది. అందువల్లే నరేంద్ర మోడీ వరుసగా భూటాన్ లో పర్యటిస్తున్నారని సమాచారం. చికెన్ నెక్ ను సవాల్ చేస్తూ చైనా ఇటీవల ఈశాన్య రాష్ట్రాల సరిహద్దుల్లో రహదారులను నిర్మించడం మొదలుపెట్టింది. అంతేకాదు బంగ్లాదేశ్, నేపాల్ దేశాలతో వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనివల్ల భారత్ కు భవిష్యత్ కాలంలో ఇబ్బందులు తప్పవు. దాన్ని గుర్తించే ముందుగా భారత్ చికెన్ నెక్ దారిని విస్తరించే పనిలో పడింది. దీనిని గోట్ నెక్ గా మార్చి.. ఈశాన్య రాష్ట్రాలలో సరికొత్త గ్రోత్ కారిడార్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీని ద్వారా చైనాకు చెక్ పెట్టాలని నరేంద్ర మోడీ బలమైన అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే భూటాన్ రాజుతో వరుసగా భేటీ అవుతున్నారు.

## ప్రియాంక రూటే... సపరేట్...



న్యూఢిల్లీ, డిసెంబర్ 7, తొలిసారి పార్లమెంటు సభ్యులుగా పబాధ్యతలు చేపట్టిన వెంటనే తనదైన స్టయిల్‌లో రాజకీయం షురూ చేశారు ప్రియాంక గాంధీ. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిసి వయనాడు వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. సోదరుడు రాహుల్ గాంధీతో పోలిస్తే ఆమె రూటే సెపరేట్ అని నిరూపించుకుంటున్నారు.వయనాడు నుంచి ఎంపీగా గెలిచిన తరువాత ప్రియాంక గాంధీ రాజకీయాల్లో మరింత యాక్టివ్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ టార్చ్‌బేరర్‌గా ఆమె దూసుకెళ్తున్నారు. సోదరుడు రాహుల్‌గాంధీతో పోటీ పడి పార్టీ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారు. వాస్తవానికి వయనాడు నుంచి గెలిచినప్పటికి ప్రియాంక దృష్టంతా ఉత్తరప్రదేశ్ పైనే ఉంది.. ఎందుకంటే కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న ఉత్తరప్రదేశే కీలకమన్న విషయం అందరికి తెలుసిందే..! గత లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ పొత్తుతో కాంగ్రెస్ ఆరు సీట్లను గెల్చుకుంది. రాహుల్‌గాంధీ కూడా రాయ్‌బరేలి నుంచి భారీ మెజారిటీతో గెలుపొందారు. 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయాలన్న ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ముందుకెళ్తున్నారు.అయితే అదే సమయంలో తనను తొలిసారి లోక్‌సభకు పంపించిన వయనాడ్ ప్రజల తరపున లోక్‌సభలో గట్టిగా గళం విన్పిస్తున్నారు ప్రియాంక.. వరదలతో తల్లడిల్లిన వయనాడ్ ప్రజలను కేంద్రం ఆదుకోవాలని ప్రియాంక పదేపదే డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ నాలుగు నెలల క్రితం వయనాడ్‌లో పర్యటించినప్పుడు అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారని, కాని ఇప్పటివరకు ప్రజలకు కేంద్రం నుంచి సాయం అందలేదంటున్నారు ప్రియాంక.రాహుల్‌గాంధీ కంటే భిన్నమైన పద్దతిలో రాజకీయం చేస్తున్నారు ప్రియాంక. ప్రధాని మోదీ, అమిత్‌షాతో రాహుల్‌గాంధీ కలిసి మాట్లాడింది చాలా తక్కువసార్లు మాత్రమే.. కాని తొలిసారి ఎంపీగా ఎన్నికైన ప్రియాంక కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. వయనాడ్ ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వయనాడ్‌లో ఉన్న పరిస్థితిని వివరించారు. విపత్తుతో ప్రజలు ఎలా నష్టపోయారో చెప్పారు. అక్కడ నదుల దిశనే మారిపోయింది. పర్వతప్రాంతాలు కొట్టుకుపోయాయి. చాలా దూరం వరకు నష్టం జరిగింది. ప్రజలకు మద్దతు లభించడం లేదు. కేంద్రం నుంచి మద్దతు లేకపోతే వాళ్లు తీవ్రంగా నష్టపోతారంటూ అమిత్ షా దృష్టికి తీసుకువచ్చారు ప్రియాంక. రాజకీయాలను పక్కనపెట్టి మానవతా ధృక్పథంతో వాయనాడ్ ప్రజలను కేంద్రం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అంతా హిందీమయం చేయొద్దు!

## ప్రజలపై బలవంతంగా రుద్దొద్దు

న్యూఢిల్లీ: కేవలం హిందీ పదాలతోనే కొత్త బిల్లులు తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం, హిందీని బలవంతంగా ప్రజలపై రుద్దుతోందని రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం ఆందోళన వ్యక్తం చేశాయి. భారతీయ వాయుయాన్ విధేయక్, 2024 బిల్లును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రవేశపెట్టారు. 90ఏళ్ల నాటి విమానాల చట్టాన్ని రద్దు చేసి ఆ స్థానంలో ఈ బిల్లును తీసుకు వచ్చారు. వాణిజ్యం చేసుకోవడాన్ని మరింత సులభతరం చేయడం, పౌర విమానయాన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకోవడం ఈ బిల్లు ముఖ్యోద్దేశంగా వుంది. వెంటనే ఈ బిల్లు పేరును మార్చాలని డిఎంకె ఎంపి కనిమొళి కోరారు. హిందీ మాట్లాడని ప్రజలపై హిందీ బలవంతంగా రుద్దాలని చూడవద్దని అన్నారు. హిందీ, సంస్కృతంల్లో బిల్లులకు పేర్లు పెట్టవద్దని కేంద్రానికి సూచించారు. టిఎంసి ఎంపి సాగరిక ఘోష్ మాట్లాడుతూ ఇన్ని చట్టాలకు హిందీ పేర్లు ఎందుకు పెడుతున్నారు? ఇది హిందీని బలవంతంగా రుద్దడమే. వైవిధ్యత, సమాఖ్య సూత్రాలను గౌరవించడం కోసం ప్రజలు తీర్పు నిచ్చారని, కానీ ప్రభుత్వం మాత్రం చట్టాలను హిందీమయం చేయడానికి పాల్పడుతోందని విమర్శించారు. బిల్లు పేరు విషయంలో పునరాలోచన చేయాలని వైఎస్ఆర్‌సిపి సభ్యుడు ఎస్.నిరంజన్‌రెడ్డి సూచించారు. బిల్లును ఇంగ్లీషులో తీసుకువస్తూ, శీర్షిక హిందీలో వుండరాదన్నారు. ఇది ఆర్టికల్ 348(1బి) కింద రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దేశంలో 56శాతం జనాభాకు హిందీ మాతృభాష కాదని అన్నారు. వారి తరపున తాను మాట్లాడుతున్నానని చెప్పారు. సిపిఐ సభ్యులు పి.సంతోష్ కుమార్ కూడా బిల్లు టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని విమర్శించారు. బిల్లు సమగ్రంగా లేదని, బిల్లు శీర్షికను సవరించాలని డిమాండ్ చేశారు. బిజెపి సభ్యుడు ఘనశ్యామ తివారీ మాట్లాడుతూ ఈ బిల్లును తెలుగు వారైన మంత్రి ప్రవేశపెట్టిన బిల్లేనని చెప్పింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారమే ఈ చర్య తీసుకున్నామన్నారు. ఏ భాషలోనైనా పేరు వచ్చిందంటే ఆ భాషను రుద్దే ప్రయత్నం కాదన్నారు.

# ఖాళీలు భర్తీ చేయండి

## రెండు వారాల్లో నివేదికలివ్వండి

న్యూఢిల్లీ : కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్రాల సమాచార కమిషన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. గత నెల 11న అందజేసిన నివేదిక ప్రకారం కేంద్ర సమాచార కమిషన్‌లో ఎనిమిది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రస్తుతం కేవలం ముగ్గురు సమాచార కమిషనర్లు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక అందజేయాలని అదనపు సొలిసిటర్ జనరల్ బ్రిజేందర్ ఛహార్‌ను న్యాయస్థానం ఆదేశించింది. కేంద్ర సమాచార కమిషన్, పలు రాష్ట్ర సమాచార కమిషనర్లలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై సమాచార హక్కు కార్యకర్త సహా పలువురు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను పురస్కరించుకొని సుప్రీం బెంచ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. మహారాష్ట్రలో ఏడు, కర్నాటకలో ఎనిమిది, ఛత్తీస్‌గఢ్‌లో రెండు, బీహార్‌లో ఒకటి, పశ్చిమ బెంగాల్‌లో నాలుగు, ఒడిషాలో ఐదు, తమిళనాడు సమాచార కమిషన్‌లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని న్యాయస్థానం గుర్తించింది. జారండ్, తెలంగాణ, త్రిపుర రాష్ట్రాల సమాచార కమిషన్లు గత కొన్ని సంవత్సరాలుగా ఉనికిలోనే లేవని, ఆయా రాష్ట్రాల్లో తాజా నియామకాలు జరగడం లేదని తెలిపింది. గత సంవత్సరం నవంబరులో జారీ చేసిన ఆదేశాల్లో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించానని గుర్తు చేసింది. రాష్ట్రాలు కూడా రెండు వారాల్లో నివేదికలు అందజేయాలని, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కాలపరిమితిని వివరించాలని ఆదేశించింది. 'ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయాన్ని రాష్ట్రాలు కూడా తెలియజేయాల్సి ఉంటుంది. రెండు వారాల్లో దీనిపై నివేదికలు అందజేయాలి' అని న్యాయస్థానం పేర్కొంది. పిటిషనర్ల తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సమాచారం అందజేయడంతో న్యాయస్థానం ఈ ఆదేశాలను వెలువరించింది. తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. సమాచార కమిషన్లలో ఖాళీలను భర్తీ చేయకపోవడమంటే సమాచార హక్కు చట్టం ఉద్దేశాన్ని నీరుకార్చడమేనని సుప్రీంకోర్టు గతంలో వ్యాఖ్యానించింది.

# చెట్లు కూలిపోవడానికి... భూ కంపానికి లింక్...

వరంగల్ , డిసెంబర్ 7, తెలంగాణలోని ములుగు జిల్లా మేడారం కేంద్రంగా బుధవారం ఉదయం భూకంపం సంభవించింది. 7:27 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం రాగా, భూమి లోపల దాదాపు 40 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మోలజీ ప్రకటించింది. హైదరాబాద్ నగరానికి 219 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంప కేంద్రం ఉంది.

భూకంప ప్రభావంతో ములుగు, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, వరంగల్, విజయవాడ, నందిగామ సహా చాలా ప్రాంతాల్లో భూమి కంపించింది. కొన్నిచోట్ల ప్రకంపనలు ఎక్కువగా ఉండగా, కొన్నిచోట్ల స్వల్పంగా గుర్తించినట్లు అక్కడి ప్రజలు బీబీసీ తెలుగు సోషల్ మీడియా పేజీల్లో కామెంట్లు చేశారు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ స్వల్పంగా భూ ప్రకంపనలు వచ్చాయి. ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఆగస్టు 31న భారీ వర్షం వచ్చి వేలాది చెట్లు నేలకూలాయి. అప్పుడు జరిగిన విధ్వంసానికి, ఇప్పుడు వచ్చిన భూకంపానికి ఏదైనా సంబంధం ఉందా? ఏపీ, తెలంగాణలో ఈ స్థాయిలో భూకంపం రావడానికి కారణం ఏమిటి? గతంలో ఈ స్థాయిలో భూకంపం ఎప్పుడు వచ్చింది? దీనిపై శాస్త్రవేత్తలు ఏమంటున్నారు? ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఆగస్టు 31న ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆ సమయంలో 80 వేలకు పైగా చెట్లు నేలకూలినట్లుగా అటవీ శాఖ అధికారులు అంచనా వేశారు. తాజా భూకంప కేంద్రం ములుగుకు సమీపంలోని మేడారంలో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ గుర్తించింది. అప్పుడు జరిగిన విధ్వంసానికి, ఇప్పుడు వచ్చిన భూకంపానికి సంబంధం ఉందని చెప్పడం సరికాదని నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ దవులూరి శ్రీనగేశ్ చెప్పారు. తుపాను లేదా భారీ వర్షాలు వాతావరణంపై ఆధారపడి ఉంటాయి. భూ ప్రకంపనలు అనేవి భూమిలోపల కొన్ని వందల కిలోమీటర్ల నుంచి వచ్చే కన్విక్షన్ కరెంట్స్ కారణంగా ఏర్పడతాయి. ఈ రెండూ పూర్తిగా విరుద్ధమైనవి. ఒక శాస్త్రీయ నిర్ధరణ లేకుండా అప్పట్లో వేల చెట్లు కూలడానికి.. ఇప్పుడు వచ్చిన భూకంపానికి సంబంధం ఉందని చెప్పలేం. ఈ రెండు ఘటనల మధ్య మూడు నెలల వ్యత్యాసం ఉంది. ఇప్పుడు భూకంప కేంద్రం 40 కిలోమీటర్ల లోతులో ఉంది. అప్పట్లో వర్ష ప్రభావం అనేది భూమికి 5 కిలోమీటర్లపై ఎత్తులో వచ్చింది. రెండింటినీ పోల్చుకుంటూ అప్పటి విధ్వంసం వల్లే ఇది వచ్చిందని చెప్పడానికి లేదు" అని చెప్పారాయన. హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలోని ఎర్త్‌క్వేక్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ రామంచర్ల కూడా ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "అప్పుడు చెట్లు కూలిపోవడం, ఇప్పుడు భూకంపం రావడం అనేది పూర్తిగా యాదృచ్ఛికం. ఈ రెండింటినీ పోల్చలేం" అని ప్రొఫెసర్ ప్రదీప్ చెప్పారు. దాదాపు 55 ఏళ్ల కిందట భద్రాచలంలో వచ్చిన భూకంపం కూడా ప్రస్తుత భూకంపం స్థాయిలోనే వచ్చిందని శ్రీనగేశ్ చెప్పారు. "అప్పట్లో భద్రాచలం కేంద్రంగా వచ్చిన భూకంపం రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదైంది. మళ్లీ ఆ స్థాయిలో ఇన్ని సంవత్సరాల తర్వాత భూమి కంపించింది. అందుకే ప్రకంపనలు ఎక్కువగా వచ్చాయి. భద్రాచలంలోని అప్పటి భూకంప కేంద్రానికి వాయువ్య దిశలో 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడారంలో ఇప్పుడు భూకంపం వచ్చింది" అని శ్రీనగేశ్ వివరించారు. అప్పట్లో భద్రాచలంలో వచ్చిన భూకంపం కేంద్రం భూమికి దాదాపు పది కిలోమీటర్లు భూమి లోతులో ఉందని సైన్స్ డైరెక్ట్ జర్నల్‌లో ప్రచురితమైన వ్యాసం ద్వారా తెలుస్తోంది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వరంగల్, ములుగు, ఖమ్మం, భద్రాచలం, విజయవాడ ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. వరదల ప్రభావంతో భూకంపాలు వస్తాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని శ్రీనగేష్ ఖండించారు. గోదావరి రిఫ్ట్ అనేది ప్రాణహిత-గోదావరి పరివాహక ప్రాంతమని, ఈ ప్రాంతంలో భూమి పొరల్లో తరచూ సర్దుబాట్లు జరుగుతుంటాయని, అందువల్ల భూకంపాలు సంభవిస్తుంటాయని చెప్పారు శ్రీనగేశ్. "భూమిలో ప్రధానంగా 16 రకాల పలకలు ఉంటాయి. ఇవి ప్రతిరోజూ వివిధ దిశల్లో పయనిస్తుంటాయి. ప్రస్తుతం భారత దేశం ఉన్న ఫలకం ఉత్తర దిశలో ఏటా 5 సెం.మీ. పయనించి ఆసియా పలకతో ఢీకొంటుంది. ఈ ఢీకొనే క్రమంలో ఏర్పడే ఒత్తిడి పలక లోపలికి విస్తరించి, ఎక్కడైతే భూమి లోపల పొరలు/పగుళు లేదా ఫాల్ట్స్ ఉంటాయో అక్కడికి చేరుతుంది. అలా వందల సంవత్సరాలపాటు ఒత్తిడి పెరిగిన తర్వాత, ఆ ఒత్తిడి భూమి లోపల ఉన్న రాళ్ల శక్తిని అధిగమించినప్పుడు పొరల్లో కదలికలు వచ్చి భూకంపం సంభవిస్తుంది" అని చెప్పారు శీనగేశ్. భూకంప తరంగాలు ఉత్పన్నమై వివిధ దిశల్లో పయనించేటప్పుడు వాటి ప్రభావం తెలుస్తుందని చెప్పారాయన. ఎక్కడో ములుగు జిల్లాలోని మేడారంలో భూకంపం వస్తే ఆ ప్రకంపనలు మేడారం నుంచి సుమారు 280 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ వరకు విస్తరించాయి. మరోవైపు మేడారం నుంచి సుమారు 230 కిలోమీటర్ల దూరంలోని రాజమండ్రిలోనూ ప్రకంపనలు వచ్చినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. అంత దూరం వరకు ప్రకంపనలు ఎందుకు వచ్చాయని పరిశీలిస్తే.. 'భూమిలో 40 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉండటంతో ఆ ప్రభావం (కోన్ ఆఫ్ ఇన్‌ఫ్లూయెన్స్) చాలా దూరం వరకు ఉంటుంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం, భూకంప ముప్పు తీవ్రత అంచనాల ఆధారంగా భారత్‌ను మొదట్లో అయిదు జోన్లుగా విభజించారు. 1993లో వచ్చిన లాతూర్ భూకంపం తర్వాత జోన్-1ను జాబితా నుంచి శాస్త్రవేత్తలు తొలగించారు.

# కొత్త పంథాలు వెతుక్కుంటున్న సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్, డిసెంబర్ 7, రోజుకో కొత్త రకం నేరాలతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఏదో ఒకరకంగా నమ్మించి వారి బ్యాంక్ అకౌంట్స్ పూర్తిగా ఖాళీ చేసేస్తున్నారు. ఈ విషయాల పట్ల సరైన అవగాహన లేకపోవడంతో బాగా చదవుకున్న వారు కూడా సైబర్ నేరగాళ్ల బుట్టలో పడి లక్షలు, కోట్లు కోల్పోతున్నారు. దీనికి సంబంధించి నిత్యం వార్తా కథనాలను మనం చూస్తూనే ఉన్నాం.. ట్రాయ్‌తో పాటు పోలీసులు సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆన్‌లైన్ వేదికగా పలు అవగాహన కార్యక్రమాలను సైతం చేపడుతోంది. మరి ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న సైబర్ నేరాలకు సంబంధించిన సమాచారం మీ కోసం..

ుఖీంఎ మీ ఫోన్ కనెక్టివిటీని నిలిపివేయాలని ఫోన్ చేసారు అంటే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

ఈవటఇలీ నుండి మీకు ప్యాకేజీ గురించి ఫోన్ చేసి, 1 నొక్కమని అడిగితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

పోలీస్ ఆఫీసర్ మీతో మీ ఆధార్ గురించి మాట్లాడితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

మీరు 'డిజిటల్ అరెస్టు'లో ఉన్నారని చెప్పారు అంటే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

మీ ప్యాకేజీ లేదా మీరు పంపిన ప్యాకేజీ లో మత్తు పదార్థాలు ఉన్నాయని చెప్పితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

మీకు "ఎవరికైనా చెప్పకు" అని చెప్పారు అంటే, వినకండి. సైబర్ క్రైమ్ పోలీసులకు 1930 నెంబర్‌కు సమాచారం ఇవ్వండి.

వాట్సాప్ లేదా ూటూ ద్వారా సంప్రదించినా, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

మీ ఖఖఏ ఎఆకి డబ్బులు పంపినట్లు చెప్పి, వాటిని తిరిగి అడిగితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

మీ కారు లేదా సోఫా కొనేందుకు ఆర్మీ లేదా అఖీఖఈ నుండి ఫోన్ చేసి, వారి ఐడీ కార్డు చూపితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

స్విగ్గీ లేదా జొమాటో నుండి ఫోన్ చేసి మీ చిరునామాను కన్ఫర్మ్ చేయమని అడిగితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

ఆర్డర్ లేదా రైడ్ రద్దు చేసేందుకు ూఖ అడిగితే, దయచేసి స్పందించకండి. ఏ సమయంలో అయినా ూఖ ని ఎవరితోనూ పంచుకోకండి.

మీకు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఎలాంటి వీడియో కాల్స్ కి జవాబు ఇవ్వకండి. ఇందులో చిక్కుకున్నట్లైతే, మీ ఫోన్ ఆపి ఆ నంబర్‌ను బ్లాక్ చేయండి.

పోలీసు, అఃఎ, ఇఆ, ఎ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చిన నోటీసులు ఉన్నా, ఆఫ్‌లైన్‌లో ధృవీకరించండి.

మీకు సమన్స్ అని కోర్ట్ నుంచి పంపించామని చెప్పినప్పుడు, అది నిజమని చెప్తే, కోర్ట్ ప్రాసెస్ సర్వర్ ద్వారా లేదా రిజిస్టర్డ్ పోస్టులో పంపమని అడగండి.

మీకు పోలీసు స్టేషన్ నుండి ఫోన్ వస్తే, స్థానిక పోలీసు స్టేషన్ వద్ద సర్వ్ చేయమని చెప్పండి.

మీ డెబిట్/క్రెడిట్ కార్డ్ వివరాలను ఎవరితోనూ పంచుకోకండి.

ుతీబీవఇజీశ్రీశ్రీవతీ ను ఉపయోగించండి. స్పామ్ లేదా ఫ్రాడ్ అని గుర్తించిన కాల్స్‌ని అవాయిడ్ చేయండి.

ఎవరైనా అత్యవసర పరిస్థితి లేదా ఇబ్బందులు అని చెప్పి, డబ్బులు పంపమని అడిగితే, దయచేసి వారి కుటుంబ సభ్యులను కాల్ చేసి ధృవీకరించండి. లేకుంటే, మీరు స్వయంగా ఆ స్థలానికి వెళ్ళండి.

"షేరు/స్టాక్ లేదా క్రిప్టోకరెన్సీ కొనడానికి" ఎవరైనా కాల్ చేయడాన్ని ఎప్పుడూ అంగీకరించకండి.

వర్క్ ఫ్రమ్ హోమ్ జాబ్ అంటూ వచ్చే కాల్స్/సందేశాలకి స్పందించకండి.

రాత్రి సమయంలో మీరు ఇబ్బందిలో ఉన్నట్లు చెప్పి, బంధువులు లేదా స్నేహితులు సాయం కోరినప్పుడు, ముందుగా కూల్‌గా ఆ పరిస్థితిని అంచనా వేయండి.

రుణాలు యాప్‌లు మిమ్మల్ని బానిస చేయవచ్చు ఎ ా రి ఎ ్ ట ౢ ష్త్రబిబిజూబ://ఇ.ఎవతీఇతీతిఎవ.ఱనీల.తిని/ ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు పోలీసులు. ఏ కోర్టు, పోలీసు స్టేషన్ లేదా ప్రభుత్వ నిఘా ఏజెన్సీ కాల్ చేసి, నేరుగా మీకు సమాచారం ఇవ్వలేదు. ఇలాంటి వాటి పట్ల కనీస అవగాహన పెంచుకుంటేనే సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండవచ్చని సూచిస్తున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు.

# తెలంగాణలో 36 వేలమందికే ఫ్రీ కరెంట్

హైదరాబాద్, డిసెంబర్ 7, (న్యూస్ పల్స్)తెలంగాణలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో హామీ మేరకు రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది.తెలంగాణలో 2023 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ఆరు గ్యారంటీ హామీలతో ప్రజలను ఆకట్టుకుంది. దీంతో పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆగ్రహంగా ఉన్న ఓటర్లు.. కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. దీంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేశారు. అయితే అనేక హామీలు ఇంకా నెరవేర్చాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఉచిత విద్యుత్‌పై తాజాగా ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. రేషన్ కార్డు ఉన్నవారికి 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తోంది. తాజా అప్‌డేట్ ప్రకారం.. 200 యూనిట్లకు విద్యుత్ వినియోగం మించితే.. ఆ తర్వాత నెల నుంచి సబ్సిడీ వర్తించదు.తెలంగాణలో 2023 డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మార్చి నెల నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చింది. గృహజ్యోతి ద్వారా తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఒక్క జీహెచ్‌ఎంసీ పరిధిలోనే 10.52 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారికి జీరో బిల్లు జారీ చేస్తున్నారు. అయితే జీహెచ్‌ఎంసీలో నవంబర్ నాటికి లబ్ధిదారుల సంఖ్య 20.71 లక్షలకు పెరిగింది. డిసెంబర్‌లో జారీ చేసిన జీఓ విద్యుత్ బిల్లులు కోటి దాటుతాయని అధికారులు పేర్కొంటున్నారు.అయితే జీహెచ్‌ఎంసీ పరిధిలో మరో 2 లక్షల మంది అర్హత ఉన్నా.. వినియోగం అధికంగా ఉన్న కారణంగా లబ్ధి పొందలేకపోతున్నారు. బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలో లబ్ధిదారులు తక్కువగా ఉన్నారు. కేవలం 36,657 మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారు. అయితే వినియోగం ఎక్కువగా ఉన్న కారణంగానే వీరు లబ్ధిపొందడం లేదు. ఈ నేపథ్యంలో అర్హత ఉన్నవారు విద్యుత్ వినియోం తగ్గించుకుంటే ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉంటుందని అధికారులు సూచిస్తున్నారుల

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మన్మోహన్

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న మన్మోహన్ గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆయనతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు ఇతర సిట్టింగ్ జడ్జీల సమక్షంలో సుప్రీంకోర్టులో ఈ వేడుక జరిగింది. జస్టిస్ మన్మోహన్ ప్రమాణస్వీకారంతో.. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరింది. 1962 , డిసెంబర్ 17 జన్మించిన జస్టిస్ మన్మోహన్ 1987లో ఢిల్లీ క్యాంపస్ లా సెంటర్ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. అదే ఏడాది సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తూ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2003లో సీనియర్ న్యాయవాదిగా నియమితులైన ఆయన 2008లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# ఓరుగల్లులో వణుకుతున్న జనం

## దోపిడీలు..హత్యలు... మానభంగాలు

వరంగల్, డిసెంబర్ 7, వరంగల్.. ప్రశాంతతకు మారుపేరు. కానీ అది ఒకప్పుడు. ఇప్పుడు సీన్ మారింది. కారణాలు ఏమైనా క్రైమ్ రేట్ పెరిగిపోతోంది. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతో ఓరుగల్లు ప్రజలు వణికిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘటనలు జరగడంతో భయాందోళనకు గురవుతున్నారు.వరంగల్ నగర రూపురేఖలు మారిపోతున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం కావడంతో.. ప్రభుత్వం వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. భారీగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తోంది. ఈ నేపథ్యంలో.. వరుసగా జరుగుతున్న నేరాలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయి. గతంలో జరిగినా.. వాటిని పోలీసులు ఛేదించారు. కానీ.. ఇటీవల జరుగుతున్న నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. ఎవరు ఎందుకు హత్య చేస్తున్నారో.. ఎవరిని చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్నిసార్లు అసలు హతుడు ఎవరు.. నిందితుడు ఎవరనేది కనుక్కోవడం సవాల్‌గా మారింది.

ఇటీవల జరిగిన హత్యలు..

ఈనెల 3న హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రాజమోహన్‌ను.. అత్యంత దారుణంగా చంపేశారు. తన కారులోనే తాళ్లతో కట్టేసి కత్తులతో పొడిచి హత్య చేశారు.

ఈనెల 3న కాజీపేటకు మాలకొండయ్య అనే 70 ఏళ్ల వృద్ధుడిపై కత్తితో దాడి జరిగింది. దుండగులు మాలకొండయ్య కొడుకుపైనా పెట్రోల్ ప్యాకెట్లను విసిరారు. ఇది పక్కగా ప్లాన్ ప్రకారం జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇటీవల పరకాల మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన మేకల యుగంధర్(35)ను అత్యంత దారుణంగా గొడ్డళ్లతో నరికి చంపారు.

చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలోని బానోతు శ్రీనివాస్ (40) బానోతు సుగుణ(35) దంపతులను ఓ యువకుడు దారుణందా నరికి చంపాడు. దీనికి ప్రేమ, పెళ్లి కారణం.

గత ఏడాది డిసెంబర్‌లో కాజీపేటలోని రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ(68)ను హత్య చేశారు. ఇంటికి సమీపంలో రోడ్డుపై ఆమె విగతజీవిగా పడి ఉంది.

బ్యాంక్ చోరీ..రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. బ్యాంకులోని లాకర్ను తెరిచి రూ.19 కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఆధారాలు దొరక్కుండా సీసీ కెమెరాల హార్డిస్క్ కూడా ఎత్తుకెళ్లిపోయారు.

అత్యాచారం..


హనుమకొండకు సమీపంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన సుమన్ అనే యువకుడు.. జులై 20న ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి చేసేందుకు ప్రయత్నించాడు. భయాందోళనకు గురైన బాలిక దుండగుడి చేతిని కొరికి తప్పించుకుంది. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.కారణాలు ఏంటీ..

ఇటీవల జరిగిన, గతంలో జరిగిన హత్యలకు ప్రధానంగా మూడు కారణాలు ఉన్నట్టు పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ఎక్కువగా ఆర్థికపరమైన వివాదాలతోనే నేరాలు జరుగుతున్నాయని.. ఓ ఏసీపీ 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు'తో చెప్పారు. ఆ తర్వాత అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారాల కారణంగా క్రైమ్ జరుగుతున్నట్టు వివరించారు. వీటి కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు

# తెలంగాణ భగత్ సింగ్ మన నారాయణ రావు పవార్

## -నిజాంను అంత మొందించాలని ఉస్మాన్ అలిఖాన్ పై బాంబు దాడి చేసిన ధీరుడు

## -నేడు ఆయన వర్ధంతి



NARAYANA RAO PAWAR
DOB: 03-10-1926 DOD:08-12-2010
TELANGANA FREEDOM FIGHTER

నారాయణ రావు పవార్ ఈయనే తెలంగాణ భగత్ సింగ్. రజాకార్ల ఆగడాలను అరికట్టాలంటే..నిజాంను అంత మొందించాలని ఉస్మాన్ అలిఖాన్ పై బాంబు దాడి చేసిన ధీరుడు. నారాయణ రావు పవార్ 1926, అక్టోబరు3న వరంగల్లులో జన్మించారు. నాలుగేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయాడు..ఈయన తండ్రి పండరీనాథ్ బీదర్ జిల్లా నుంచి వరంగల్ కు వలస వచ్చాడు. పవార్ ప్రాథమిక చదువంతా వరంగల్ లోనే జరిగింది. ఎనిమిదో తరగతిలో ఉండగానే ఆర్య సమాజానికి దగ్గరయ్యాడు. పండిత్ రుద్రదేవ్, పండింత్ నరేంద్రజీలను తన గురువులుగా ప్రకటించుకున్నాడు. 1944 లో ఇంటర్ పాసై లా కోర్సు చేయాలని అందులో చేరిన ఆర్థిక పరిస్థితుల కారణంగా దాన్ని కొనసాగించలేదు. రేషన్ డిపార్ట్ మెంటులో ఎన్యుమరేటర్ గా చేరి కొంత ఆర్థికంగా నిలదొక్కుకొని లా కోర్సు చేయడానికి హైదరాబాద్ వెళ్లాడు. ఇతను ఎనిమిదవ తరగతిలో వుండగానే ఆర్య సమాజంతో సంబంధాలుండేవి. ఆర్య సమాజానికి చెందిన పండిత రుద్రదేవ్, పండిత నరేంద్రదేవ్ లు ఈయనకి గురువులు. వారితో కలసి అప్పట్లో మత మార్పిడులను అడ్డుకునేవారు. రాత్రి పూట హరిజన బస్తీలలో బడులు నడిపి వారి పిల్లలకు విద్య గరిపే వారు. నారాయణ రావు హైదరాబాదుకు వచ్చింతర్వాత కొంత మంది యువకులను చేరదీసి "యువ క్రాంతి దళ్" ఏర్పాటు చేశారు. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుగా వుండి కొంత ఆర్థిక సహాయం కూడా చేసేవారు. ఆ విధంగా ఆర్య సమాజ కార్యక్రమాలలో పాల్గొంటూ న్యాయవాద విద్యను కొనసాగించాడు. 1946 లో ఒకసారి దారుస్సలాం మైదానంలో మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగాన్ని విన్నాడు. రెచ్చగొట్టే అతని మాటలు జీర్ణించుకోలేక పోయాడు. ఏదైనా సాహసం చేయాలని అపుడే నారాయణరావు మిత్ర బృందం నిర్ణయించుకున్నది . . కాని ఏది? అనే స్పష్టత లేదు. "లా" కోర్సులో భాగంగా ప్రతి రోజు హైకోర్టులో జరిగే వకాలత్ కోర్సులకు వెళ్లేవాడు. ఒకనాడు వకాలత్ కోర్సుకు వెళుతుండగా నారాయణ రావు మిత్రుడు వకాలత్ క్లాసులు ఎలా వుంటాయో చూడాలని వెంట వచ్చాడు. ఆలా వారు వెళుతుండగా నయాపూల్ వంతెన వద్ద పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేశారు. ప్రతి రోజు నిజాము నవాబు దారుల్ షిఫాలోని తన తల్లి సమాధిని దర్శించుకోడానికి వెళ్లివస్తుంటాడు. ఆ సమయాలలో పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేస్తారు. నిలబడి వున్న నారాయణ రావు మిత్రబృందం కారులో వెళుతున్న నిజామును చూశారు. అప్పుడు మిత్రబృందంలోని ఒకడు అనాలోచితంగా, హఠాత్తుగా తన మిత్రులతో నిజామును చంపేస్తె అని అన్నాడు. ఆతరువాత ఆసంగతి గురించి ఎవరు మాట్లాడు కోలేదు. కొన్ని రోజుల తర్వాత మిత్రుడు బాలకిషన్ ఆ రోజు అనుకున్నట్లు నిజామును చంపాలని నిర్ణయించుకున్నట్లు నారాయణ రావుకు చెప్పాడు. అందరు సరేననుకొని ప్రణాళికను రూపొందించుకున్నారు. వీరందరూ సుభాష్ చంద్ర బోస్ ఉపన్యాసాలను శ్రద్ధగా చదివేవారు. అందులో అతని నినాదం మీరు మీ రక్తాన్నివ్వండి..నేను మీకు స్వాతంత్రం ఇస్తాను..అన్న మాటలు వీరందరినీ ఉద్రూతలూగించింది. దాంతో మిత్రులందరు, బాంబులేసి నైజామును చంపాలని, ప్రాణ త్యాగానికైనా సిద్ధపడాలని నిర్ణయించుకున్నారు.నారాయణ రావు, పండిత విశ్వనాథ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గమధ్యంలో షోలా పూర్ వద్ద లక్ష్మణ రావు బాపూజీ వీరికి కనబడ్డాడు. అప్పటికే లక్ష్మణ రావు ప్రముఖ క్రిమిల్ లాయరు. బాంబు లెందుకని లక్ష్మణ రావు అడుగగా రజాకార్లను చంపడానికని అబద్ధం చెప్పారు. దాంతో అతను నిజామునె ఎందుకు చంప కూడదు? అని సూటిగా అన్నాడు. దాంతో వీరు అసలు సంగతి చెప్పేసారు. దాంతో లక్ష్మణ రావు వీరికి ఆరు వందల రూపాయలిచ్చి జాగ్రత్తలు చెప్పి పంపాడు. బొంబాయిలో రెండు బాంబులు కొని తిరుగు ప్రయాణంలో లక్ష్మణ రావును షోలాపూర్లో కలిసి రెండు రివ్వార్లను అడిగి తీసుకున్నారు. బాంబులు విఫలమైతె రివాల్వర్ తో పని కానిచ్చాలని వీరి పథకం. చివరకు మూడు విషం సీసాలను కూడా అడిగి తీసుకున్నారు. మొదటి రెండు పథకాలు విపలమైతే మూడో మార్గంగా విషం తీసుకుని చావాలని వీరి పథకం.హైదరాబాద్ వచ్చి వివరంగా ఒక ప్రతిజ్ఞా పత్రాన్ని తయారు చేశారు. వీరు నిజాంను ఎందుకు చంపాలను కున్నది? దాని సారాంశం ఒక పత్రంలో రాసి, ఆరాసిన నకలును నారాయణ స్వామి వద్ద వుంచారు. పథకం అమలు చేసిన రోజు నారాయణ స్వామి బెజవాడ వెళ్లి ఆనకలు పత్రాన్ని, ముగ్గురు మిత్రులు కలిసి తీసుకున్న పోటోను, పత్రికల వారికి, రేడియో వారికి అంద జేయాలని ముందె నిర్ణయించు కున్నారు. ప్రతిజ్ఞా పత్రంపై ముగ్గురు మిత్రులు..అనగా నారాయణ రావు పవార్ జగదీష్, గండయ్య తమ రక్తంతో సంతకం చేశారు. డిసెంబరు నెల నాల్గవ తారీఖు 1947 సాయంకాలం నాలుగు గంటల సమయం.. కింగ్ కోటి రోడ్డు, నిజాం నివాసంముందు. రోడ్డు పై ముగ్గురు మిత్రులు దూర దూరంగా అక్కడక్కడా నిలబడాలి, మొదటి వ్యక్తి విఫలమైతే రెండో వాడు పని కానిచ్చాలి, అక్కడా తప్పితే మూడో వాడు పథకాన్ని అమలు కానివ్వాలి. ఇది వారి పథకం. కింగ్ కోఠి రోడ్డులో ప్రతి చౌరస్తా వద్ద ఒక పోలీసు మరొక జవాను ఉన్నారు. కానిస్టేబుల్ ట్రాపిక్ ను నియంత్రిస్తే జవాను ఆచుట్టు పక్కల తిరుగుతున్న జనాలపై నిఘా పెడుతున్నాడు. నారాయణ రావు గల్లీలోంచి రోడ్డు పైకి వచ్చి తన సైకిల్ను గోడకు ఆనించాడు. ఇది జవాను గమనించాడు. అప్పటికే నిజాము కారు రెండో కానిస్టేబులు వద్దకు వచ్చింది. ఇంతలో నారాయణరావు సంచిలో నుండి బాంబును బయటి తీసి దాని 'పిన్' లాగి నిజాం వస్తున్న కారు పైకి విసిరాడు. అది పెద్ద శబ్దంతో పేలి పోయింది. అది పడ్డ ప్రదేశంలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ముగ్గురు సాధారణ పౌరులు తీవ్ర గాయ పడగా ఒక చిన్న పిల్ల అక్కిడికక్కడే మరణించింది. కారు మాత్రం తప్పించు కుంది. నారాయణ రావు జేబులో చేయి పెట్టి రివాల్వర్ తీసే లోపె జవాను వచ్చి అతని చెయ్యి పట్టుకున్నాడు. అతను విషం మింగే అవకాశం కూడా లేదు. బాంబు శబ్దం విన్న మిగతా ఇద్దరు పథకం సఫలం అయిందని అక్కడి నుండి తప్పుకున్నారు. లేక పోతే నిజాముకు ఇదే ఆఖరి రోజు అయ్యేది.నారాయణ రావును పోలీసులు చుట్టుపక్కల వున్న ప్రజలు విచక్షణా రహితంగా కొట్టారు. ఒకడు రాయితో మూతి మీద కొట్టగా పళ్ళు రాలి పోయాయి. బాంబు పేలిన ప్రాంతంలో ఒక డాక్టర్ ఇల్లు ఉంది. నిజాం కారు డ్రవర్ తెలివిగా కారును ఆ ఇంటి లోనికి పోనిచ్చాడు. నారాయణ రావు బాంబు వేస్తున్నప్పుడు మొదట చూసిన వ్యక్తి ఆ డాక్టర్ ఇంటి వాచ్ మాన్. అతను అరబ్బువాడు. వాడు నారాయణ రావును తన మొలలో వున్న బాకు తీసి చంప బోయాడు. అక్కడున్న ఇనస్పెక్టర్ చేయి అడ్డం పెట్టి ఇప్పడే చంపొద్దు...రహస్యాలు రాబట్టాలి అని వారించాడు. అతని చేతికి గాయం అయింది. కోర్టు విచారణలో కూడా ఈ అరబ్బు కాపలాదారుడే మొదటి సాక్షి. పోలీసు స్టేషనులో విచారణ సమయంలో నారాయణ రావుని నీవు హిందువువా మిస్లిం వా, నీ పేరేమిటని అడగ్గా హిందు, ముస్లిం తేడా తెలియకుండా వుండ డానికి తన పేరు బాబు అని అన్నాడు. కాని పోలీసులు నారాయణ రావు బట్టలన్నీ వూడ దీసి అతను హిందువని నిర్ధారించారు. ఇంతలో నైజామ్ ప్రధాని మీర్ లాయక్ అలి అక్కడికి వచ్చి నారాయణ రావునుద్దేసించి నిన్ను ఎవరు పంపారు, రాజ కుటుంబీకులా లేక సర్దార్ పటేలా అని ప్రశ్నించాడు. దానికి నారాయణ రావు తనే స్వయంగా ఈ పనికి పూనుకున్నానని చెప్పాడు. అలా రెండు రోజులు పలు రకాలుగా చిత్ర హింసలు పెట్టారు పోలీసులు. ఆ మరు దినం ఎదురు సెల్ గదిలో గండయ్య ఉన్నాడు. అతను అద్దెకు తీసుకున్న సైకిల్ పైన వున్న పేరును బట్టి దాని ఆధారంతో పోలీసులు గండయ్యను అరెస్ట్ చేశారని ఆ తర్వాతి తెలిసింది. పోలీసులు వరంగల్లు వెళ్లి నారాయణ రావు ఇంటిని శోధించారు. నారాయణ రావు తండ్రి తన కొడుకు అంత సాహసికుడు కాదన్నాడు. నిజ నిర్ధారణకు, అతడిని హైదరాబాదు తీసుకొచ్చి ఖైదీని చూపగా అతడు తన కొడుకే నని ఒప్పుకున్నాడు. ఆ తండ్రి తన కొడుకు ఇంత పనిచేశాడని కోప్పడలేదు, కొట్టలేదు, అసహ్యించు కోలేదు. కొడుక్కి అంతా మంచి జరుగు తుందని, దేవుడు రక్షిస్తాడని, దైర్యం చెప్పాడు కొడుక్కు. నారాయణ రావు తన కేసును వాదించ డానికి ఏ వకీలును నియమించు కోలేదు. తన కేసును తనే వాదించు కున్నాడు. విచారణ సమయంలో నారాయణ రావు తండ్రి వచ్చి నప్పుడు మిఠాయి తెచ్చి ఇచ్చే వాడు. దైర్యం చెప్పేవాడు. నారాయణ రావు విచారణ సందర్భంలో తను తయారు చేసుకున్న ప్రతిజ్ఞా పాటాన్ని మళ్లి, మళ్ళి చెప్పేవాడు. నారాయణ రావు తండ్రి తనయుడి విడుదల కొరకు, పండరి నాథుడు విఠల్ దేవునికి మొక్కుకొని జుట్టు, గడ్డం, మీసాలు పెంచి సాధువులా జీవించాడు. చివరకు అత్యున్నత న్యాయస్థానం నారాయణ రావు పవార్ కు ఉరి శిక్ష విధించింది. అపుడు నారాయణ రావు పవార్ గర్వంగా "సర్ కటా సక్తే హై లెకిన్ ఝుఅ సక్తే నహీ" అనిపండిత రాం ప్రసాద్ బిస్మిల్ల కవిత చరణాలను బిగ్గరగా పాడుకున్నాడు. 1948 సంవత్సరం, సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ స్టేట్ స్వతంత్ర భారత్ లో విలీనం అయి పోయింది. హైదరాబాద్ సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి వారి ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశారు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరాబాద్లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్నుమూసాడు.

## కారులో హత్య కేసులో నిందితుడు అరెస్టు



వరంగల్ లో సంచలనం సృష్టించిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి మర్డర్ కేసును పోలీసులు చేధించారు. యూట్యూబరే హంతకుడిగా తేల్చారు. అప్పు ఇవ్వలేదన్న కోపంతో అతి కిరాతకంగా హత్య చేసినట్లు గుర్తించారు. మృతుడికి మద్యం తాగించి కర్రతో కొట్టి చంపాడు నిందితుడు. మృతుడు రాజమోహన్ ఒంటిపై ఉన్న బంగారం దోచుకెళ్లాడు. ఎటువంటి ఆధారాలు లేకుండా హత్యచేసిన నిందితుడిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడు ములుగు జిల్లా కోమటిపల్లికి చెందిన శ్రీనుగా గుర్తించారు. నిందితుడు శ్రీనుకు గతంలోనే నేరచరిత్ర వుంది. డబ్బు, బంగారం కోసమే హత్య చేశానని నిందితుడు శ్రీను ఒప్పుకున్నట్టు సమాచారం.

## నల్గొండ జిల్లాలో రోడ్ల అభివృద్ధికి రూ 204 కోట్లు మంజూరు

హైదరాబాద్నల్గొండ జిల్లాకు 5 రోడ్ల విస్తరణ, పటిష్టతకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికోరారు. ఆడిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి 204 కోట్ల రూపాయలు మంజూరూ చేసారు. ఈ మేరకు 5 రహదారుల పనులను మంజూరు చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. నల్గొండ పట్టణంలోని లతీఫ్ సాహెబ్ గుట్ట వరకు ఘాట్ రోడ్ నిర్మాణానికి అలాగే బ్రహ్మంగారిమఠం శివాలయం రోడ్డు నిర్మాణానికి 140 కోట్లు, ఏ అనిశెట్టి దుప్పలపల్లి నుండి ఖాజీరామారం వయా కనకాల పల్లి, నల్గొండ -నకిరేకల్ పిడబ్ల్యుడి పజ్జూరు రోడ్డు విస్తరణ మరియు పటిష్టం చేసే పనులకు 20 కోట్ల రూపాయలు మంజూరు చేసారు. సాగర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి కనగల్ రోడ్డు వయా తిమ్మన్న గూడెం రోడ్డుపనుల విస్తరణ,పటిష్ఠతకు14 కోట్ల రూపాయలు, 16 కోట్ల రూపాయలతో చర్లపల్లి నామ్ రోడ్డు నుండి పిట్లంపల్లి వరకు రహదారి విస్తరణ, పటిష్ట పరచే కార్యక్రమాలకు, నార్కెట్పల్లి నుండి మంద్ర రహదారి విస్తరణ పటిష్టత పనుల కోసం 14 కోట్ల మంజూరు అయ్యాయి.

## నిజాం సాగర్ కు పూర్వ వైభవం తీసుకువస్తాం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం



టూరిజం ప్రమోషన్ లో భాగంగా నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి క్ష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్లో ప్రాచీన కట్టడాలైన గోల్బంగ్లా, గుల్గస్తె బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు

ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న కోడెల విక్రయం కలకలం

రాజన్నసిరిసిల్ల వేములవాడ రాజన్న ఆలయంలో కోడెల అమ్మకాలు కలకలం రేపాయి. మంత్రి కొండా సురేఖ సిఫారసుతో ఆగస్టు 12న 49 కోడేలు వరంగల్ జిల్లాకు చెందిన రాంబాబు అనే వ్యక్తికి అప్పగించారు. అయన ఆ 49 కోడెలను అక్రమంగా విక్రయించాడని ఆరోపణ. దైవభక్తితో భక్తులు రాజన్నకు సమర్పించిన కోడలను మంత్రి సిఫారసుతో రాంబాబు పొంది విక్రయించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకుల ఫిర్యాదుతో రాజన్న కోడెల విక్రయం వెలుగులోకి వచ్చాయి. ఆలయ ఈవో వినోద్ రెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి మెప్పుకోసం నిబంధనలు విరుద్ధంగా కోడెలను ఆలయ ఈవో అప్పగించారని ఆరోపించారు. రైతులకు రెండు నుండి మూడు కోడేలు అప్పగించే అధికారులు మంత్రి లెటర్ ను విచారించకుండానే ఏకంగా 49 కోడలు ఇవ్వడంపై మండిపడ్డారు. మంత్రి అనుచరుడు రాంబాబు పై వరంగల్ జిల్లా గీసుకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా ఒకే వ్యక్తికి కేటాయింపు పై విచారణ జరపాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు, భక్తులు అంటున్నారు.

## పిల్లికి శ్రీమంతం వేడుక

ఖమ్మం జిల్లా మధిర సిపిఎస్ రోడ్ లో అల్లూరి నాగభూషణం, పద్మావతి దంపతులు తమ పెంపుడు పిల్లి సాషా కడుపుతో ఉండగా దాని మీద ఉన్న అభిమానంతో దానికి శ్రీమంతం వేడుక చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు పిల్లికి శ్రీమంతం చేయటం చాలా ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన జంతు ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు.

## జలాల్ పూర్ చెరువు దగ్గర స్థానికుల నిరసన

యాదాద్రి భువనగిరి భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ చెరువు వద్ద కారు ప్రమాదంలో మృతిచెందిన ఘటనకు నిరసనగా కొత్తగూడెం - పోచంపల్లి మధ్యలో ఉన్న చెరువు కట్ట వద్ద గ్రామస్తులు ధర్నాకు దిగారు. స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రోడ్డుపై గ్రామస్తులు బైఠాయించారు. ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగిన అధికారులు పట్టించుకోవట్లేదని నిరసనకు దిగారు.

## .హైవే పై ఛేజింగ్

నల్గొండ హైద్రాబాద్ - విజయవాడ నేషనల్ హైవేపై యాక్షన్ మూవీ రేంజ్ లో చేజింగ్,ఫైటింగ్ చోటు చేసుకున్నాయి. హయత్ నగర్ లో 108 వాహనాన్ని చోరీ చేసి విజయవాడ వైపు దొంగ పారిపోయాడు. దొంగను పట్టుకునేందుకు పోలీసులు హైవేపై అలర్ట్ అయ్యారు. హయత్ నగర్ నుంచి సూర్యాపేట దాకా సదరు దొంగ పోలీసులను ముప్పు తిప్పలు పెట్టాడు. అంబులెన్స్ సైరన్ తో రయ్ రయ్ మంటూ అతి వేగంతో పరారయాడు. చిట్యాల వద్ద పట్టుకునే క్రమంలో ఏఎస్ఐ జాన్ రెడ్డిని ఢీకొట్టి పారిపోయాడు. జాన్ రెడ్డి పరిస్థితి విషమంగా వుండడంతో చికిత్స నిమిత్తం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కేతేపల్లి (మం)కొర్లపహాడ్ టోల్ గేట్ వద్ద గేట్ ను ఢీకొట్టి పారిపోయాడు. చివరకు సూర్యాపేట (మం)టేకుమట్ల వద్ద రోడ్డుకు అడ్డంగా లారీలు పెట్టి దొంగను పోలీసులు

# వెలమ వివాదంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్లారిటీ

**తప్పుగా భావిస్తే నా మాటలను ఉపసంహరించుకుంటున్నా**
**నియంతృత్వ ధోరణి అవలంబించే వారిని నేను విమర్శించాను**
**వెలమలని ఉద్దేశించి అలా మాట్లాడలేదు**
**నేను మాట్లాడిన మాటలను వెనుక ముందు కత్తిరించి పెట్టారు**
**నేను ఒక శాసనసభ్యుడిని అందరినీ గౌరవిస్తా**
**షాద్ నగర్ లో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్**

వెలమలను దూషించారన్న వివాదంపై రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించారు. తన మాటలు వెలమ జాతికి సంబంధించినవిగా భావిస్తే తన మాటలను ఉపసంహరించుకుంటున్నానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. తను మాట్లాడిన మాటలను వెనక ముందు కత్తిరించి కొన్ని మాటలను మాత్రమే వివాదాస్పదంగా మార్చి కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని స్పష్టం చేశారు. తను ఒక శాసనసభ్యుడునని అందరి సహకారంతోనే ఎమ్మెల్యేగా మారానని అన్నారు. గత పది ఏళ్లుగా నియంతృత్వ ధోరణి అవలంబించిన కల్వకుంట్ల కుటుంబం గురించి ఉద్దేశించి తను మాట్లాడే తప్ప వెలమ సమాజంపై తనకు ఎలాంటి తప్పుడు అభిప్రాయం లేదని క్లారిటీ ఇచ్చారు. ఒకవేళ ఈ మాటలు తప్పుగా భావిస్తే తాను ఈ మాటలను వెనక్కి తీసుకుంటున్నానని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం మాట్లాడిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కొంతమంది చేశారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం అప్పులు కుప్పలుగా మార్చాలని అని చెప్పే క్రమంలో వారిని ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని కానీ ఎవరిని కించపరచాలని గాని వారి మనోభావాలను నొప్పించాలని ఉద్దేశం తనకు లేదని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు ఒక పేదింటి బిడ్డనైన తాను అన్ని వర్గాల సహకారంతోనే ఎమ్మెల్యే అయ్యానని అందరి సహకారం ప్రేమ నాపై ఉందని కొన్ని యూట్యూబ్ ఛానల్ కాంట్రవర్సీ క్రియేట్ చేయాలని ఉద్దేశంతో ఆ వీడియోలో ముందున్న మాటలని తొలగించి కేవలం వెలమలు అనే మాటలను వైరల్ చేశారని నా మాటల ద్వారా వారి మనసు నొప్పించి ఉంటే నా మాటలను వెనక్కి తీసుకుంటున్నానని మరోసారి స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బీసీ సెల్ చైర్మన్ చంద్రశేఖర్, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడి కార్యకర్తను హత్య చేసిన మావోయిస్టులు



భద్రాచలం: డిసెంబర్ 07 చత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా, బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఆర్పి ఎఫ్ క్యాంపు సమీపంలో మావోయిస్టులు అంగన్వాడీ కార్యకర్తనుహత్య చేసినట్లు తెలిసింది. బీజాపూర్, తిమ్మాపూర్ లోని సీఆర్పీఎఫ్ క్యాంపు నుండి 1 కి.మీ. దూరంలో అంగన్వాడీ కార్యకర్త దారుణ హత్యకు గురికావడం ప్రజలను భయాందోళనకు గురిచేసింది. అంగన్వాడీ కార్యకర్త లక్ష్మికి మావోయిస్టుల నుండి ఇప్పటికే రెండుసార్లు హెచ్చరిక వచ్చినట్లు సమాచారం. అంగన్వాడీ కార్యకర్తను ఇంటి నుంచి బయటకు తీసుకెళ్లి కుమారుడి ఎదుటే రాత్రి 8 గంటల సమయంలో పదునైన ఆయుధాలతో దాడి చేసి హత్య చేశారు. రక్షించేందుకు వచ్చిన కొడుకుతో దుండగులు గొడవ పడ్డారు. ఇన్ ఫార్మర్ గా వ్యవహరిస్తున్నందునే అంగన్వాడీ కార్యకర్త లక్ష్మిని మావోలు హత్య చేసినట్లు గా సమాచారం.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఆర్ఆర్ఆర్బాధితులు, రైతులు



హైదరాబాద్ రిజనల్ రింగ్ రోడ్ బాధితులు శనివారం నాడు మాజీ మంత్రి హరీష్ రావును కలిసారు. ఆర్ఆర్ఆర్ విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని మంత్రికి వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ కూడా తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ? ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఉత్తర దిక్కు ఆర్ఆర్ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గారి చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దౌర్భాగ్యం. ఆర్ఆర్ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

? మధ్య నుండి రోడ్డు వెళ్లడం వలన మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదని అన్నారు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికి గాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ? ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి, . బాధితులతో కలిసి ఆర్ఆర్ఆర్ మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు. కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గమని అన్నారు.

# పోలీసులకు చిక్కిన రాయపర్తి ఎస్.బి.ఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా



వరంగల్ గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబై లక్షల నాలగువేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠా ఏర్పాడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల కిందిత ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుండే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్రలకు చెందిన మిగితా నిందితులు కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్దపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడైన హిమాష్ను డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాన్ని చేరుకున్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు. అనంతరం మిగితా ఆరుగురు నిందితులో పంట పొలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకొని అక్కడ వున్న కిటీకిని నిందితులు తొలగించి బ్యాంక్ లోనికి చొరబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరీటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తికెళ్లారు. చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకొని నిందితులు చోరీ సొత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు వీడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగివెళ్ళిపోయారు.

ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పదిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుల పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు



నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహేందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## మంత్రి సీతక్కను కలిసిన సోయం బాపురావు, ఆత్రం సక్కు

హైదరాబాద్ మంత్రి, అదిలాబాద్ ఇంచార్జ్ సీతక్కను ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రి సీతక్కకు సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు శాలువా కప్పి సత్కరించారు. ఇటీవల కాంగ్రెస్ లో సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు చేరారు. మంత్రి సీతక్క ఇరువురు నేతలను కాంగ్రెస్ లోకి స్వాగతం అంటూ అభినందించారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు



హైదరాబాద్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సర్వే చేయించినందుకు రాష్ట్ర ఉద్యోగ జేఏసీ, బీసీ ఉద్యోగులు శనివారం నాడు ప్రజాభవన్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాన్ని బహుకరించి, భారీ గజమాల వేసి, శాలువాతో సత్కరించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడు ఎనిమిది తొమ్మిది తేదీల్లో నిర్వహిస్తున్న కార్నివాల్ ఉత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలి. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేకు సంపూర్ణ సహకారం అందించి భాగస్వామ్యమైన ఉద్యోగులందరికీ అభినందనలు. కుల గణన పూర్తి తర్వాత ప్రభుత్వం తయారు చేసేటువంటి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తాం. ఈ రాష్ట్రం మన అందరిదీ ఈ రాష్ట్రాన్ని మనందరం కలిసి బాగు చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, దేవరకొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కుంభ మేళా కు ఆహ్వానం పలుకుతున్నాం..
# ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్



విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయం లో ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కు ఘన స్వాగతం పలికారు.బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి నేతృత్వంలో బిజెపి నేతలు స్వాగతం పలికారు. ఈసందర్భంగా బిజెపి నేతలు ను ఉద్దేశించి ప్రసంగించారు .

తొలి సారిగా ఆంధ్రప్రదేశ్ కి వచ్చాను. దుర్గా మాత అంటే శక్తి మాతను దర్శనం చేసుకున్నానని ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య భాషణ చేస్తూ ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా అభివృద్ధి పరుగు లు పెడుతుందన్నారు.పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల స్థాయిలో బిజెపి జాతీయ స్థాయిలో బలం గా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సబ్ కా సాద్ నినాదం తో అభివృద్ధి పథం వైపు తీసుకుని వెళుతున్నారు 2047 వికసిత్ భారత్ లక్ష్యం గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పని చేస్తున్నారు




మహా రాష్ట్ర లో మూడవ సారి అద్భుతమైన విజయాన్ని సాధించాం.ఏక్ హై తో సేఫ్ నినాదం మహా రాష్ట్ర ప్రజల్లో కి తీసుకొని వెళ్ళాం.కాంగ్రెస్ విమర్శలు ను ప్రజలు పట్టించుకోలేదు. ప్రయాగ రాజ్ లో మూడు నదులు గంగ యమున సరస్వతి నదుల సంగమం. 2025 జనవరి లో మహా కుంభమేళ నిర్వహిస్తున్నాం.40 కోట్ల మంది భక్తులు వస్తారు వారి కి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రజలను మహా కుంభమేళ కు ఆహ్వానం పలుకుతున్నాని అన్నారు.

ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం అధ్యక్షత వహించారు. 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, బిజెపి సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ తదితరులు పాల్గొన్నారు

# హమాలీ కూలిపనులను అడ్డుకోవడం మానవత్వం కాదు

### --- రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి
### --- అర్హత లేని వారికి పని కల్పించాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేస్తున్న సీఐటీయూ అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలి
### --- విలేకరుల సమావేశంలో ఎఫ్.సి.ఐ గోడాం హమాలీల ఆవేదన

ఖమ్మం నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాంలో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోడం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎఫ్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేయుచున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు. సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు ల మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోడానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్, హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్డి సురేష్, రంజిత్, వీరబాబు, వీరేష్, ఏడుకొండలు, మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో సుబ్రహ్మణ్యశ్వర స్వామి షష్ఠి వేడుకలు

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుండి పోటెత్తారు. భక్తులకు ఆటంకలు లేకుండా అధికారులు క్యూ లైన్లు ఏర్పాటు చేసారు. ఉచిత లైన్లు, ప్రత్యేక దర్శనం లైన్లు ఏర్పాటు చేసారు. భక్తులకు దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు.

# అదానీ అక్రమ డీల్ పై విచారణ చెయ్యరెందుకు వైఎస్ షర్మిలా రెడ్డి



విజయవాడ రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషం. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్ పై ఎందుకు పెట్టలేక పోతున్నారు? అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా ? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా అని నిలదీసారు. మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు? టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకచసితో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి అన్నారు. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారు. గుజరాత్ లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేపించారు. తాము అధికారంలో వచ్చాక నిజాలు నిగ్గు తేలుస్తాం అని.. గొప్ప గొప్ప మాటలు చెప్పారు. మరి ఇప్పుడేమైంది చంద్రబాబు గారు? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని, అధికారం దగ్గర పెట్టుకొని, మౌనంగా ఎందుకు ఉన్నారు సార్ ? అంటే ఆనాడు జగన్ అదానీకి అమ్ముడు పోయారు. ఇప్పుడు మీరు అమ్ముడు పోయారు అనే కదా అర్థం. మిమ్మల్ని కూడా తక్కెడలో అదానీ నిలబెట్టారు అనే కదా అర్థం. చంద్రబాబు ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ మిమ్మల్ని కొనకపోతే, అదానీ ఒప్పందాలపై ప్రతిపక్షంలో చేసింది నిజమైన ఉద్యమం అయితే, వెంటనే ఏసీబీని మీ పంజరం నుంచి విడుదల చేయండని అన్నారు.

## మధ్యవర్తిత్వం సమస్య పరిష్కారానికి పార్టీలకు సహాయపడుతుంది.
## బి.రాధ రాణి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్)



ఎమ్మిగనూరు మధ్యవర్తిత్వం సమస్య పరిష్కారానికి పలు మార్గాలను గుర్తించడంలో పార్టీలకు సహాయపడుతుందని బి.రాధ రాణి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) నంద్యాల, పేర్కొన్నారు.ఈ రోజు ఉదయం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.రాధ రాణి మధ్యవర్తిత్వం గురించి, మధ్యవర్తిత్వం వల్ల పార్టీలకు జరిగే ప్రయోజనాల గురించి న్యాయవాదులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ప్రజలు విచారణకు వెళ్లకుండా న్యాయపరమైన సమస్యను పరిష్కరించడానికి ఒక మార్గం అని, సాధారణంగా కోర్టు కేసు దాఖలు చేసిన తర్వాత మధ్యవర్తిత్వం జరుగుతుంది. కానీ, కోర్టు కేసు ప్రారంభమయ్యే ముందు కూడా ఇరు పార్టీలు మధ్యవర్తిత్వం చేసుకోవచ్చని అన్నారు.మధ్యవర్తిత్వంలో పార్టీలు తమ కథను చెప్పే అవకాశం ఉందని, మధ్యవర్తి రెండు పార్టీలకు ఆమోదయోగ్యమైన ఒప్పందాన్ని చేరుకోవడానికి సహాయం చేస్తాడని తెలిపారు. మధ్యవర్తిత్వంలో పార్టీలు ఒక ఒప్పందాన్ని చేరుకోలేకపోతే, కేసును కోర్టులో దాఖలు చేయవచ్చు లేదా ఇప్పటికే దాఖలు చేసినట్లయితే, న్యాయమూర్తి ఫలితాన్ని నిర్ణయించే విచారణ కోసం అది తిరిగి కోర్టుకు పంపబడుతుందని అన్నారు.మధ్యవర్తిత్వం సంబంధాలను మెరుగుపరచడానికి లేదా సరిచేయడానికి సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురు రాజారావు,కోశాధికారి మురళీకృష్ణ, న్యాయవాదులు దామోదర్ రెడ్డి,సాల్మన్,ఆనంద్, నాగరాజు,కుమార్ లింగమూర్తి, పి.ఎం.ఆర్ ప్రసాద్, శ్రీనివాసులు, ఏసేబు,రామామూర్తి,రంగనాథ్ మరియు మహిళ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు.



# పాతబస్తీలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పాల్గొన్న మంత్రి పొన్నం

హైదరాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా చార్మినార్ వద్ద ఓల్డ్ సిటీ అసెంబ్లీ ఇన్చార్జి ల ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం జరిగింది. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ , ఎమ్మెల్యే దానం నాగేందర్ , గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్ ,అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయింది. ఎల్బీ స్టేడియం సాక్షిగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా మేమంతా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశాం. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ప్రగతి భవన్ ను జ్యోతిరావు పులే ప్రజా భవన్ గా మార్చుకున్నం. ప్రజా ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రతిపక్షాలు ప్రభుత్వ వైఫల్యాలు చూపే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రతిపక్షాలకు బాధ్యత ఉంది మీరు మీ బాధ్యత సక్రమంగా నిర్వహించండని అన్నారు.

తెలంగాణ అభివృద్ధికి సలహాలు సూచనలు తీస్తే తీసుకుంటాం. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని నెలకే పిల్లి శాపనార్థాలు పెడుతున్నారు. ప్రభుత్వం కూలిపోతుంది , నిలవనీయం, నడవనీయం మేము ఎది చెప్తే అదే నడవాలి అని ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారని అన్నారు.

అలా ఈ ప్రజాస్వామ్య పాలనలో నడవదు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశాం.. ఇప్పటి వరకు 116 కోట్ల మంది మహిళలు ఉచితంగా.. 4 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని ఆదా చేశారు. ఆరోగ్య శ్రీ నీ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అమలు చేస్తున్నాం. గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ 5 సంవత్సరాలు అమలు చేశారు. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. పేద పిల్లలు హాస్టల్ లో చదువునే వారికి నాణ్యమైన ఆహారం అందించడానికి 40% కాస్మొటిక్ డైట్ చార్జీలు పెంచాం. 25 వేల పాఠశాలల ను అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా 1100 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించాం. ఉపాధ్యాయ నియామకాలు , బదిలీలు, ప్రమోషన్లు చేశాం. తెలంగాణ పోరాటానికి నీళ్లు, నిధులు, నియామకాలు చేపట్టాం. సంవత్సరం లోపు 55,143 ఉద్యోగాలు భర్తీ చేశాం. తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచింది. సంవత్సర కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నామని అన్నారు.

## గుజరాత్ బీజేపీ అధ్యక్షుడిపై కాంగ్రెస్ ఎంపి పిర్యాదు

హైదరాబాద్ గుజరాత్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. బీజేపీ గుజరాత్ఎక్స్ ప్లాట్ఫారమ్లో పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ పై పిర్యాదు చేసారు. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించే విదంగా , లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారిపై దుష్ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ నల్లధనం నుండి తన వాటాను సేకరిస్తున్నారనే ఆరోపణతో కరెన్సీ నోట్లను కలిగి ఉన్న మార్ఫింగ్ చిత్రాన్ని కూడా పోస్ట్ చేసిందని పిర్యాదులో పేర్కొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న విజయోత్సవాలా ఏర్పాట్లు

### నక్లెస్ రాడ్ లో బిర్యాని, చాట్, ఐస్ క్రీం, తెలంగాణా, నార్తన్ తదితర వెరైటీ ఫుడ్ స్టాళ్ళ ఏర్పాటు
### సాయంత్రం నగర వాసులను అలరించనున్న వందేమాతరం శ్రీనివాస్ మ్యూజికల్ నైట్

హైదరాబాద్ డిసెంబర్ 07 ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పి.వి .నర్సింహ రావు మార్గ్ లో నరగంలోని ప్రముఖ హుటల్స్ ఫుడ్ స్టాళ్లను నేటి నుండి 9 తేది వరకు ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ , మొగలాయి, తెలంగాణా, ఆంధ్ర వంటకాలతో పాటు బేకరి ఐటమ్స్ ఐస్ క్రిమ్ పార్లర్లను విజయోత్సవాల్లో పాల్గొనే సందర్శకుల సౌకర్యార్థం వందకు పైగా ఫుడ్ స్టాళ్లను అందుబాటులోకి తెచ్చారు. నేడు సాయంత్రం జరిగే వందేమాతరం శ్రీనివాస్ మ్యూజికల్ నైట్ నిర్వహణకు ఐమాక్స్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో విశాలమైన స్టేజి నిర్మాణం, సౌండ్ సిస్టం తోపాటు సందర్శకులకు సీటింగ్ ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. ఈ ఏర్పాట్లను సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ డా. హరీష్ తోపాటు శాఖ ఉన్నతాధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.అంతర్జాతీయంగా పేరోందిన హైద్రాబాదీ దమ్ బిర్యాని తోపాటు మొగలాయి, జఫ్రాని బిర్యాని పర్యాటకులకు అందిచేదుంకు ప్రముఖ హోటళ్ళయిన ప్యారెడైజ్, పిస్తా హౌజ్, షాదాబ్, బడేమియా కబాబ్ తదితర హోటళ్లు తమ బ్రాండ్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. వీటితోపాటు తెలంగాణ వంటకాలుగా పేరొందిన పాలమార్ గ్రీల్, తెలంగాణ విందు, అంకాపూర్ నాటు కోడి చికెను, ఫుడ్ జాయింట్స్ ను అందుబాటులోకి తెచ్చారు..

నిలోఫర్ కెఫె, బ్రౌన్ బేర్ బేకరిలు ప్రాంకిల్ మ్యాగి హాట్స్పాట్ కాంటినెంటల్ కాఫీ, ప్రాంకి అండ్ రోల్స్, మొమోస్ అండ్ ఫ్రైస్ తో పాటు గోకుల చాట్ కూడ తమ సంస్థ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేసారు. వీటి,తో పాటు ఆగ్రా చాట్ అండ్ స్వీట్స్ ఐస్ కంనప్షన్ ఎం బైట్స్, స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు స్త్రీ శక్తి క్యాంటిన్లను కూడ పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు.

# ప్రభుత్వ0 మారితే తెలంగాణ తల్లి మారుతుందా ?




**గండీపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 7** డిసెంబర్ 2024 తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సమస్య తీసుకు వచ్చింది, ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం నగలు కిరీటం ధరించి, బతుకమ్మను ఒక చేత పాడి పంటలు మరొక చేత దరించి ఉంటే ఆమె దొరసాని అని, అసలు తెలంగాణ తల్లి కాదనీ, సాదా సీదాగా కనిపించే హస్తం గుర్తుతో పేదరికాన్ని ప్రతిబింబిస్తూ ఉన్న ఈ ప్రతిమ అసలు తెలంగాణ తల్లి అని ప్రస్తుత పాలకులు కొత్త చిత్రం విడుదల చేసినారు, పైపేట్టు కొత్త సచివాలయం నిర్మించి నప్పుడు అక్కడ ఉన్న తెలుగు తల్లి (ఆంధ్ర) విగ్రహా స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతారని ప్రచారం జరిగింది తత్వార సాంప్రదాయ పరంగా నివసించే భూమిని మాతృ భావనతో ఆరాధించడం భరత మాతగా పూజించడం మన సాంప్రదాయం అందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెట్టడం సబబే కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ తల్లి విగ్రహం పెట్ట దలచిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రజలు వాపోతున్నారు అందుకు బదులుగా నిలదీసే సమయం ఆసన్నమైందని అతి తొందరలోనే పరిష్కార మార్గం వస్తుందని ప్రజలకు అందె లక్ష్మణ్ రావు తెలియ చేసినారు

# ఏం.జీ పార్కులో బాత్రూమ్స్ కావాలి



**గండీపేట మండలం ప్రజా బలం ప్రతినిధి 7** డిసెంబర్ 2024 మణికొండ మున్సిపలిటి పరిధిలోని అలకాపురి టవున్ షిప్ లో ఉన్న మహాత్మా గాంధీ పార్క్ లో ప్రజల సౌకర్యార్థం బాత్రూమ్స్ కట్టడానికి దాదాపు 18 నెలల క్రితం స్థానిక కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్ కౌన్సిల్ లో ప్రతిపాదించగా, సాంక్షన్ అయినప్పటికి కట్టడం మొదలు పెట్టడం లేదనీ నవీన్ కుమార్ ఆరోపిస్తూ ఇట్టి విషయమై ప్రతి కౌన్సిల్లో అధికారులను నిలదీస్తూ వస్తుండగా గతంలో టెక్నికల్ అనుమతుల వల్ల జాప్యం అయినదని మునిసిపల్ కమీషనర్ చెప్పడం జరిగినదని, ఈ విషయమై తిరిగి కమీషనర్ ను కలిసి ఇప్పటికైనా టెండర్ ప్రక్రియని తొందరగా పూర్తి చెయ్యమని కౌన్సిలర్ విజ్ఞప్తి చేయడం అందుకు బదులుగా కమీషనర్ హామీ ఇస్తూ అతి శీఘ్రముగా టెండర్ ప్రక్రియ మొదలు పెట్టి బాత్రూమ్స్ కట్టడం పూర్తి అవుతుందని కమీషనర్ చెప్పినారనీ నవీన్ కుమార్ ప్రజలందరికీ తెలియ చేసినారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి .

# తపస్ రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి




**తూప్రాన్ 7/12/24 ప్రాజబలం న్యూస్ :-** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం తూప్రాన్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, పెండింగ్ మెడికల్ జిపిఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు అన్నారు.తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ పెండింగ్ డిఏ లను ప్రకటించాలని, పి ఆర్ సి ని ప్రకటించి, వెంటనే అమలు చేయాలని,డిసెంబర్ 17 వ తేదీ నాడు ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు .సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఖాళీ అయిన స్థానాలను ప్రమోషన్ల ద్వారా నింపాలి అని , ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించొద్దని, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకులాలలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, తపస్ మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి, సుజాత, తుప్రాన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను ప్రసాద్, సంతోష్ తపస్ జిల్లా నాయకులు రవీందర్, చక్రవర్తి, వేణు,సుమతి,సంజీవ్, శ్రీకాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్,రాజేశ్వర్,మెట్టుశేఖర్,లక్ష్మీనారాయణ,మల్లేష్, ప్రసాద్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్,నాగిరెడ్డి,కృష్ణ మూర్తి,ఆంజనేయులు,తులసిరామ్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ధు,ఉమ్లా నాయక్, నర్సింలు ,నాగిరెడ్డి,ప్రభాకర్,చంద్రయ్య,పోచయ్య, స్వామి, శ్రీనివాస్, కృష్ణ, దుర్గ ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ అప్లికేషన్ పై అవగాహన



**ప్రజా బలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 7:** ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ అప్లికేషన్ పై పంచాయతీ సెక్రెటరీ లకు మరియు మున్సిపల్ వార్డు అధికారులకు, సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. కావున కలెక్టరేట్లో శనివారం రోజున ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఒక్కో ఉద్యోగికి 50 దరఖాస్తులు పరిశీలించేలా లక్ష్యాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడలు అధికారి శ్రీనివాస మూర్తి మరియు జిల్లా పంచాయతీరాజ్ అధికారి, హౌసింగ్ డిఈ,ఏఈ లు ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్స్ పాల్గొనడం జరిగింది.

# సింగరేణి గైర్హాజర్ ఉద్యోగులకు కౌన్సిలింగ్



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 7** భూగర్భగనులలో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలని మందమరి ఏరియా జి దేవేందర్ అన్నారు. శుక్రవారం ఏరియాలోని సి.ఈ.అర్ క్లబ్ లో శాంతి ఖని, కె.కె -5, రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ కళ్యాణి ఖని ఓపెన్ కాస్ట్ గనులలో మరియు వివిధ డిపార్టుమెంటు ల లో కనీసం 100 మస్టర్లు చేయని, గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అదృష్టమని మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. ఈకౌన్సిలింగ్ కు 102 మందికి గాను 55 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరి సలేంద్ర సత్యనారయణ,సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఎండి అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్.ఇ జయప్రకాష్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని, డి.వై.పి.ఎం విశ్రాంత్, గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.




# మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

# చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 7**మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలంలో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటించారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన ఒక కోటి 20 లక్షల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు, ఒక కోటి 57 లక్షల ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పొన్నారంలో 25.89 లక్షలతో సీసీ రోడ్డు, స్కూల్ కంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క ప్రభుత్వం చేయనటువంటి రైతు రుణమాఫీ ఒకే దఫాలో రెండులక్షల రైతు రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను జనవరి నుంచి అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. చెన్నూరు నియోజక వర్గ అభివృద్దే నా లక్ష్యమని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# పేదింటి అమ్మాయి పెళ్లికి

# ప్రజా వెల్ఫేర్ సొసైటీ అండ



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 7** మంచిర్యాల జిల్లా రామకృష్ణ పూర్ లో నివాసం ఉంటున్న పేద కుటుంబం బోడ రవి మణమ్మ గార్ల దంపతులకు ఇద్దరు సంతానం. వృత్తిరీత్యా కూలిపని చేసుకొన్నీ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల వారి పెద్ద కూతురు పెళ్లి కుదిరగా విషయాన్ని తెలుసుకుని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ కొంతమంది దాతలు దగ్గరికి వెళ్ళి వారి సహకారంతో బీరువా, బియ్యం కొనుగోలు చేసి వారి కుటుంబానికి అందించారు. సహాయం అందించిన ప్రజా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ కు దాతకు సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్,మందమర్రి పట్టణ అధ్యక్షులు నదిపాట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, ఎండీ జావిద్ పాషా, ఎర్రబెల్లి రాజేష్,అన్వేష్ లు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం మంత్రి అనిత

అనకాపల్లి ఏపీ ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది.విద్యార్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని చేపట్టింది.దీంట్లో బాగంగా అనకాపల్లి జిల్లా యస్. రాయవరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గోని విద్యార్ధులతో ముచ్చటించారు.ఆరు నెలల్లో ప్రభుత్వం విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకువచ్చుందని,విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రణాళికతో ప్రక్షాళన చేస్తున్నారని,పిల్లలకు టీచర్స్ కు మధ్య అభినవభవ సంబంధం ఉండాలని,పిల్లల యొక్క ఆరోగ్యంపై కూడా విద్యాశాఖ దృష్టి పెట్టిందని,తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని,పిల్లలకు చదువులు చెప్పడం ఒక్కటే టీచర్స్ బాధ్యత కాకుండా వ్యవహారశైలిని కూడా పరిశీలించాలని,పిల్లలు గంజాయికి విపరీతంగా బానిసలు అవుతున్నారని,పిల్లలను తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు నిరంతరం పరిశీలించాలని అన్నారు.అనంతరం పాఠశాలలో విద్యార్ధులతో కలిసి భోజనం చేశారు.



కార్వాన్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కీర్తి రాకేష్ గారికి ఘన సన్మానం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గెలుపొందిన కీర్తి రాకేష్ కు కార్వాన్ డివిజన్ అధ్యక్షులు అల్లె రాంకుమార్ వి సాయికుమార్ జియాగూడ యూత్ కాంగ్రెస్ నాయకులు వి గోవర్ధన్ రెడ్డి పి రాకేష్ రాజ్ జి హర్షిత్ కుమార్ పి నితిన్ కుమార్ ఎం సాయిరాం జి నరేష్ పి సాయిరాజ్ పి సురేష్ రాజ్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డు సిబ్బంది రోజువారీ జీతభత్యం పెంపు పై హర్షం వ్యక్తం చేసినా నిర్మల్ జిల్లా హోంగార్డ్ సిబ్బంది



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డు సిబ్బంది రోజువారీ జీతభత్యం పెంపు పై హర్షం వ్యక్తం చేసినా నిర్మల్ జిల్లా హోంగార్డ్ సిబ్బంది

హోంగార్డుల సేవలను గుర్తించి రోజువారీ జీతం, ఇతర అలవెన్స్ పెంపు ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి గారికి పాలాభిషేకం చేసిన నిర్మల్ జిల్లా హోమ్ గార్డ్ సిబ్బందితెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో పనిచేస్తున్న హోంగార్డు సిబ్బందికి డిసెంబర్ 6 న హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు హోంగార్డు సేవలను గుర్తించి రోజువారి జీతం మరియు ఇతర అలవెన్సు పెంపుపై నిర్మల్ జిల్లా హోంగార్డ్ సిబ్బంది కృతజ్ఞతలు తెలుపుతూ వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా హోంగార్డు సిబ్బంది మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై పోలీసులతో సమానంగా విధినిర్వాహణలో శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజల రక్షణ కొరకు క్రమశిక్షణగా తమకు అప్పగించిన విధులు నిర్వర్తిస్తూ బాధ్యతాయుతమైన సేవలను అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా యొక్క సేవలను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హోంగార్డ్ సంక్షేమం కొరకు సిబ్బందికి ప్రకటించిన వివరాలు.

1. హోమ్ గార్డుల దినభత్యం ఇప్పుడున్న రు921/-నుండి రు 1000/-కు పెంపు.

2. హోమ్ గార్డ్స్ వారం పరేడ్ అలౌన్స్ ను నెలకు రూపాయలు 100/-నుండి రూపాయలు 200/- కు పెంపు.

3. హోమ్ గార్డ్స్ లో పనిచేస్తూ దురదృష్టవశాత్తు సహజమరణం పొందినా,యాక్సిడెంట్ మరణం చెందినా రూపాయలు 5 లక్షల. ఎక్స్ గ్రేషియా

ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆర్.ఐ రమేష్, హోం గార్డు సిబ్బంది అలీం, సురేందర్,నారాయణ, నరేందర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## ముగిసిన 'ఏగోలపు' ప్రస్థానం..

### .అంతిమయాత్రలో పాల్గొన్న పౌర హక్కుల సంఘాలు.

### మల్లయ్య మృతితో మూగబోయిన రానాపూర్.

### విప్లవ నినాదాలతో దద్దరిల్లిన రానాపూర్.

కమాన్ పూర్ భూమి బుక్తి కోసం 1995లో నాటి సిపిఐ ఎం ఎల్ పీపుల్స్ వార్ పార్టీలో 1995లో చేరిన ఏ గోలపు మల్లయ్య ఏలియాస్ మధు 46 నేటి సిపిఐ ఎంఎల్ మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కమిటీ కార్యదర్శిగా, ప్లాటు కమాండర్ గా పనిచేయడంతో పాటు పెద్దపల్లి పెద్దపల్లి మహాదేవపూర్ ఏటూరు నాగారం ప్రాంతాల్లో పార్టీ అభివృద్ధి కొరకు ఉద్యమ విస్తరణ కోసం తెలంగాణ ప్రాంతానికి వచ్చి ఈనెల1 ములుగు జిల్లా ఏటూరు నాగారంకు వచ్చి చల్పాక అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మల్లయ్య మృతదేహాన్ని శుక్రవారం రాత్రి శుక్రవారం రాత్రి ఇంటికి తీసుకువచ్చి స్వగ్రామం రానాపూర్ కు తీసుకొస్తారు. మృతదేహాన్ని ప్రజాసంఘాల నాయకులు పలు ప్రజాసంఘాల నాయకులు, పౌర హక్కుల సంఘం నాయకులు అమరు వీరుల కమిటీ బంధుమిత్రుల కమిటీ నాయకులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. శనివారం జరిగిన మల్లయ్య మల్లయ్య అంతిమయాత్రలో పాల్గొన్న వారు జోహార్ అమరవీరులకు పోరాడుదాం పోరాడుదాం సమా సమాజ సాపన కోసం పోరాడుదాం పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప నినాదాలతో రానాపూర్ రానాపూర్ దద్దరిల్లింది. గ్రామస్తుల కుటుంబ సభ్యుల రోదనతో గ్రామం మూగపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా జిల్లా పౌర హక్కుల ప్రధాన కార్యదర్శి మాదర వేణి కుమారస్వామి మాట్లాడుతూ శిల్పాక అడవుల్లో జరిగినది ఎదురు కాల్పులు ఏమాత్రం కాదని ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఆహారంలో విష పదార్థం ప్రయోగించి స్పృహ కోల్పోయిన తర్వాత పట్టుకెళ్ళి తీవ్ర చిత్రహింసలు పెట్టి పోలీసులు సమీపము నుండి కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు ప్రచారాన్ని తెర లేపారని అన్నారు. దండకారణ్యంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదనులకు అంబానీలకు అప్పజెప్పడానికి గిరిజనులను తరలించే పాత్రలో భాగంగా అక్కడి గిరిజనులకు వెళ్లగొట్టేందుకు పథకం పని వారికి మద్దతు పలుకుతున్న మావోయిస్టులను ఏరిపారేసే కుట్రలో భాగంగానే మోడీ. షాలు చేస్తున్న ఏకపక్ష కాల్పుల్లో భాగంగానే నేడు జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధి జీవులు బుద్ధి జీవులు , మేధావులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన అన్నారు.



## నేనావత్ కిషన్ నాయక్ సేవలు మర్చిపోలేము......

**ప్రజాబలం కొల్చారం మండలం డిసెంబర్ (07)**మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం కుడి చేరుతాండ కు చెందిన నేనావత్ కిషన్ నాయక్ గత పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ వార్డ్ నెంబర్ గా పనిచేస్తున్న నే నావత్ కిషన్ నాయక్ 52 సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందాడు ముగ్గురు కొడుకులు ఇద్దరూ ఆడపిల్లలు ఉన్నారు

## సీసీఐ పత్తి కొనుగోల్లలో ప్రైవేట్ దందా. కంచె చెను మేసిన చందంగా సీసీఐ అధికారుల వ్యవహారం.

వరంగల్ రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలన్న విధంగా కేంద్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఎన్నో చర్యలను చేపట్టింది ప్రధానంగా తెలంగాణలో వరి పంట తరువాత అత్యధికంగా రైతులు పండించేది పంట పత్తిపంట.. పత్తి పంట చేతికి రావడానికి విత్తనం నాటిన మొదలు రైతులు వివిధ రకాల సస్యరక్షణ పద్ధతులతో పాటుగా ఎన్నో రకాల రసాయనిక ఎరువులు పురుగుమందులను వాడుతారు తీరా పత్తి పంటలు దిగుబడి తక్కువ కావడంతో అప్పుల బాధలో ఉన్న రైతులకు ఊరట కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోల్లను చేపట్టి మద్దతు ధరను అందించే విధంగా చేపట్టిన చర్యలు క్షేత్రస్థాయిలో ఫలించటం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి సీసీఐ కొనుగోలు లో కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలైన చర్యలు చేపట్టినప్పటికీ వాటిని అధికారులు పట్టించుకోకపోవడంతో నిజమైన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్లో గల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పత్తి కొనుగోలులో సంస్కరణలు తీసుకువచ్చిన వాటి ఫలితాలు రైతులకు అందకపోవడంతో లబోదిబోమంటున్నారు. నర్సంపేట డివిజన్లోని వివిధ మండలాలలో రైతులు మార్కెట్ కి తెచ్చే పత్తి తేమశాతం లేకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని విధంగా ఉండాలని రైతులు పత్తిని దళారులకు అమ్మకుండా సిసిఐకి అమ్మే విధంగా ప్రచారాన్ని నిర్వహించడంలో సిసిఐ అధికారులు నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారు అన్న విమర్శలు డివిజన్లో విస్తృతంగా వినిపిస్తున్నాయి నర్సంపేట డివిజన్లోని వివిధ మండలాలలోని గ్రామాలకు చెందిన రైతులు తమకు పెట్టుబడి ఇబ్బందిగా ఉండడంతో కాస్తో కూస్తో ఏరిన పత్తి పంటను గ్రామాలలో విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్న దళారులకు అమ్ముకోవడం సర్వసాధారణంగా మారింది వాటిని నియంత్రించాల్సిన మార్కెట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వివరించడంతో రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు వీటికి తోడుగా దళారులు పారు రైతుల వద్దకు ఉన్న పత్తిని రైతుల పేరున తిరిగి సిసిఐకి అమ్మడం ఇక్కడ నిత్య కృత్యంగా మారిందని నర్సంపేట డివిజన్లో రైతులు ఆరోపిస్తున్నారు తమ వద్ద తక్కువ ధరకు కొని దళారులు సిసిఐ అధికారులతో కుమ్మక్కై ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది నర్సంపేట డివిజన్లో నర్సంపేట తో పాటు గూడూరు మండలాలలో మూడు కాటన్ మిల్లులు ఉన్నాయి రైతులు పండించిన పత్తికి తేమ 8 శాతం నుండి 12 శాతానికి మించకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అలాంటి దానికి సీసీఐ అధికారులు అత్యధికంగా చెల్లించే అవకాశాలుంటాయని అంటున్నప్పటికీ ఆ రాయితీ నిజమైన రైతులకు అందకుండా పోతుందని వాపోతున్నారు

అక్రమ కొనుగోల దందా

నర్సంపేట డివిజన్లోని వివిధ మండలాల్లో గల గ్రామాలకు చెందిన రైతులు పండించిన పత్తికి బదులు సీసీఐ అధికారులు దళారుల వద్దనే ఎక్కువ మొత్తంలో కొనుగోలు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది ఈ డివిజన్లోని రైతులు మొదటి నుండి వ్యవసాయం ప్రధాన ఆదాయ వనరుగా భావించి పత్తి పంటను పండిస్తారు మార్కెట్లో ఉండే మోసాలపట్ల జాగ్రత్త వహించకుండా తమ పంటను దళారులకు అమ్ముకొని అత్యధికంగా నష్టపోతారన్న భావన ఈ ప్రాంత ప్రజల్లో నెలకొంది దాన్ని ఆసరాగా చేసుకున్న దళారులు రైతుల వద్ద నుండి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి అదేపత్తిని దళారులు రైతుల పేరున సిసిఐ అధికారులకు అమ్ముకొని ప్రభుత్వం అందించే రాయితీని పొందుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి దానికి ప్రధాన కారణంగా సీసీఐ అధికారుల వ్యవహారం పుష్కలంగా అందుతుందన్న విమర్శలు చోటుచేసుకున్నాయి కంచె చేను మేసిన చందంగా సీసీఐ అధికారుల నిర్వాకంతో నిజమైన రైతులు నష్టపోవడమే కాకుండా దళారులకు ప్రభుత్వ సొమ్ము చెందుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సీసీఐ అధికారులు నిజమైన రైతుల వద్ద కంటే దళారుల వద్దనే ఎక్కువగా పత్తి కొనుగోలు జరుపుతున్నట్లు ఇక్కడి రైతులు ఆరోపిస్తున్నారు.

కంచె చేను మేసిన చందంగా సీసీఐ అధికారుల వ్యవహారం.

కంచే చేను మేసిన చందంగా సీసీఐ అధికారుల వ్యవహారం కొనసాగుతుందని రైతులు బాహాటంగా ఆరోపిస్తున్నారు మార్కెట్లో ఉండే లోసుగులతో సీసీఐ అధికారులు దళారుల వద్ద అక్రమ కొనుగోలు చేపడుతూ ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి నర్సంపేట డివిజన్లోని వివిధ మండలాల్లో గల వివిధ గ్రామాలలో రైతులు వేసిన పత్త్నేత్రాలను పరిశీలించినట్లయితే సిసిఐ అధికారుల బండారం బయటపడుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కు పిలుపునిచ్చిన ఆటో యూనియన్ సంఘాలు...

జమ్మికుంట మండల పరిధిలోని స్థానిక బస్టాండ్ ఏరియా, కొత్తపల్లి మడిపల్లి చౌరస్తా వద్ద శనివారం రోజున, రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బందుకు పిలుపునిచ్చిన యూనియన్ సంఘాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆటోలను బందు చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టి నేటితో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని, ఈ పథకం వలన ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం వలన నాలుగు లక్షల ఆటో కార్మికులు రోడ్డున పడ్డామని కావున ఇట్టి పథకాన్ని ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీ శనివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలను బందు చేసి తెలంగాణ ప్రభుత్వానికి తమ నిరసనలు వ్యక్తం చేశారు. మరియు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ పెండింగ్ చాలాన్లు రద్దుచేసి తమకు న్యాయం చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం 12,000 రూపాయల ఆర్థిక సాయం తక్షణమే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఇట్టి నిరసన కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ మారపల్లి శ్రీనివాస్, హుజురాబాద్ నుండి జమ్మికుంట రూటు టౌన్ ప్రెసిడెంట్ గుడ్ల కిట్టయ్య, కొత్తపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మంథిని శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్ ధరుగుల కుమార్, క్యాషియర్ నేరెళ్ల రంజిత్, మరియు డ్రైవర్స్ ఎండి హబీబ్ , కే శ్రీనాథ్, బి మల్లేష్ ఎం సుక్కయ్య, కే,ప్రవీణ్, తదితరులు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట

న్యూఢిల్లీ గ్రూప్-1 అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు లో ఊరట లభించింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా వేయాలని కోరుతూ వేసిన పిటిషన్ను కొట్టివేసింది. కొత్త నోటిఫికేషన్ చట్టవిరుద్ధమని కొందరు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్ 14 తప్పులున్నాయని పిటిషన్లో పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయాలని హైకోర్టును కోరారు. అభ్యర్థుల పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. పిటిషన్పై విచారణ జరిపిన జస్టిస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. పిటిషనర్లు మెయిన్స్కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టుల జోక్యంతో నియామకాల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. మెయిన్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది. ఫిబ్రవరిలోగా మెయిన్స్ ఫలితాలు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ తెలిపింది.

# నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును పూర్తి చేసి నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "ఎంత ఖర్చయినా కానివ్వండి. ఎన్ని కష్టాలైనా రానివ్వండి. కాలుష్యం లేని, కలుషితం లేని నీరు ఇవ్వడం కోసం మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవం బాధ్యత నాది. కలుషితాల నుంచి నల్గొండ నుంచి విముక్తి చేసే బాధ్యత నాది. అడ్డం వచ్చేవారి సంగతి చూసే బాధ్యత మీది" అని అన్నారు.

ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నల్గొండలో నిర్వహించిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, మూసీ పునరుజ్జీవం, నల్గొండ జిల్లా సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తామన్న విషయాన్ని పునరుద్ఘాటించారు. ఇంకా ఏమన్నారంటే...

మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు జీవించలేని పరిస్థితులు తలెత్తబోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఫ్లోరైడ్ బారిన పడి నల్గొండ ప్రజలు అనేక విధాలుగా నష్టపోయారు.

మూసీలో కొట్టుకొచ్చే శవాలు, కళేబరాల నుంచి విముక్తి కలిగించి ఈ జిల్లాలో వ్యవసాయానికి, తాగునీటికి ఉపయోగపడే విధంగా గోదావరి నుంచి నీటిని తరలించి కృష్ణా నదిలో కలిసే వరకు ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఎన్ని నిధులైనా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

ఈ ప్రాంతానికి కృష్ణా నదీ జలాలను ప్రవహింపజేసి దేశానికే తలమానికంలా నిలబెట్టాలన్న ఆలోచన ప్రభుత్వం చేస్తోంది.

ప్రపంచంలోనే పొడవైన 44 కిలోమీటర్ల ఎస్–ఎల్ బీసీ టన్నెల్ ను పూర్తి చేసి 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 500 గ్రామాలకు తాగునీటిని ఇవ్వాలని ఆనాడు ప్రణాళికలు సిద్ధం చేశాం.

బ్రహ్మణవెల్లంల ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీరివ్వాలని సంకల్పించాం. కానీ గడిచిన పదేళ్ల ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాటాల గడ్డ నల్గొండ జిల్లాలో ఉత్సవాలు చేసుకోవడం సంతోషకరం.

21 వేల కోట్ల రూపాయలతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం. ఒక్క నల్గొండ జిల్లాలోనే 2400 కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ జరిగింది.

66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఇచ్చిన మాట ప్రకారం సన్నాలకు రూ. 500 బోనస్ ఇచ్చాం.

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ప్రభుత్వ పరంగా 55,143 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర దేశంలోనే ఏ రాష్ట్రానికి లేదు.

నల్గొండ రింగ్ రోడ్డును పూర్తి చేస్తాం. రీజినల్ రింగ్ రోడ్డుతో పాటు 50 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీని కట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.

ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర్ రాజనర్సింహ గారు, తుమ్మల నాగేశ్వరరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం



ఫెంగల్ తుపాను ప్రభావం తగ్గక ముందే.. భారత వాతావరణ కేంద్రం షాకింగ్ ప్రకటన విడుదల చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు ప్రకటించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వరుసగా మూడు రోజుల పాటు వర్షాలు పడుతాయని ఐడీఎం ప్రకటించింది. ఇప్పటికే ఫెంగల్ తుపాను ధాటికి తమిళనాడు అతలాకుతలం అయ్యింది. ఇప్పుడు మరో అల్పపీడనం అని ప్రకటించడంతో.. అక్కడి ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఫెంగల్ ప్రభావం ఏపీ, తెలంగాణపై పెద్దగా లేకపోయినా.. తాజా అల్పపీడన ప్రభావం ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు.

ఇదీ పరిస్థితి..

వాతావరణ శాఖ అధికారుల ప్రకారం.. ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల్లో ఉపరితల ఆవర్తనం ఆవహించింది ఉంది. దీని కారణంగా దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ డిసెంబర్ 12వ తేదీ నాటికి వాయుగుండగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో.. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, యానాం భారీ ఈదురు గాలులు వీస్తాయి. అలాగే.. దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి.ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఆకాశం నల్లటి మేఘాలతో నిండిపోయింది. ఆయా చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. శనివారం నాడు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఇదిలాఉంటే.. రానున్న రెండు రోజుల్లో అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం, పశ్చిమ గోదావరి, నెల్లూరు, చిత్తూరు, జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

తెలంగాణలోనూ భారీ వర్షాలు..

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఆయా జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. వాతావరణం చాలా చల్లగా ఉంది. హైదరాబాద్‌లో పలు చోట్ల చిరు జల్లులు కురిశాయి. రానున్న రెండు రోజుల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెప్పారు.

భారీగా పెరిగిన చలి తీవ్రత..

తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత భారీగా పెరిగింది. వాతావరణం చల్లగా మారింది. ఆకాశం మేఘాలతో నిండిపోయింది. దక్షిణ, నైరుతి దిశగా వీస్తున్న గాలుల కారణంగా ఉష్ణోగ్రతలు మరింత కనిష్టానికి పడిపోతున్నాయి. తెలంగాణలో నిర్మల్, ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. ఏపీలోనూ ఇదే పరిస్థితి ఉంది. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగా

## జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేటశనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడిఓలు యంపిఓ లు, మున్సిపల్ కమిషనర్ లతో ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ నిర్వహణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్ రూపొందించిదని, ఇది వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా సర్వేయర్లు మొబైల్ యాప్ నమోదు చేస్తారని పేర్కొన్నారు. సర్వేయర్ల పోగా ఇంకా సిబ్బంది అవసరం ఉన్న చోట అధికారులు తగిన సిబ్బందిని గుర్తించి నమోదుకు నియమించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వివరాల నమోదు జరగాలని. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్ లు పరిశీలించుకుని అవి సరైనవని దృవీకరించుకున్న తరువాతే యాప్ లో నమోదు చేయాలని అన్నారు. అనర్హులకు ఇళ్లు ఇవ్వకుండా, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశం ద్వారా అధికారులు సందేహాలు పూర్తిగా నివృత్తి చేసుకుని, గ్రామ, వార్డుల వారీగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసుకుని, సర్వే ప్రక్రియను ప్రారంభించి 15 రోజుల్లోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవి, జడ్పీ సీఈఓ రమేష్,టు, బి హెచ్ కె నోడల్ అధికారి శ్యాం ప్రసాద్, పాల్గొన్నారు.

# అధికారం మాత్రమే పోయింది..

## బీఆర్ఎస్‌పై ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు : కేటీఆర్

హైదరాబాద్ డిసెంబర్ 7 ఈ ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మనసు విరిగిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు.గాంధీ భవన్ బోసిపోతోంది? తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు.సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరఫున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com